జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 321 విశాఖపట్నం | బుధవారం 19 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00

## చిరువ్యాపారులకు..
# తోడుగా నేనుంటా..: జగన్



అమరావతి: చిరు వ్యాపారుల కష్టాల్లోంచి పుట్టుకొచ్చిందే జగనన్న తోడని, చిరువ్యాపారులకు తోడుగా నేనుంటానని సీఎం జగన్ అన్నారు.వరుసగా నాల్గవ ఏడాది జగనన్న తోడు పథాకాన్ని అమలు చేయటం ఆనందంగా ఉందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఇవాళ సీఎం జగన్ వర్చువల్ పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా జగనన్న తోడు పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం కింద 5,10,412 మందికి ప్రభుత్వం మరో విడత వడ్డీ లేని రూ. 549.70 కోట్ల రుణాలను అందజేయడంతో పాటు గతంలో ఈ పథకం ద్వారా రుణాలు పొంది, సకాలంలో చెల్లించిన వారికి రూ. 11.03 కోట్ల వడ్డీ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నామని సీఎం జగన్ తెలిపారు.

చిరు వ్యాపారులకు పెట్టుబడి సాయంగా వడ్డీలేని రుణాలు రాష్ట్రంలో ఉన్న చిరు వ్యాపారులకు పెట్టుబడి కష్టాలకు చెక్ పెడుతూ వారికి సాయంగా వడ్డీలేని రుణాలు అందజేస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. వారికి మంచి చేయాలనే ఉద్దేశంతోనే జగనన్న తోడు పథకం తీసుకువచ్చామన్నారు. ఈ పథకం ద్వారా 5,10,412 మంది లబ్ధిదారులకు రూ.560.73? కోట్ల లబ్ధి చేకూరుతుందని, ఒక్కొక్కరికి రూ.10 వేల నుంచి రూ.13 వేల వరకు వడ్డీ లేని రుణాలు అందుతాయని తెలిపారు. అంతేకాకుండా కొత్తగా మరో 56 వేల మందికి జగనన్న తోడు అందిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. మరి ముఖ్యంగా రూ.11.03 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ కూడా విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకూ రూ. 2,955 కోట్ల వడ్డీ లేని రుణం అందించామని స్పష్టం చేశారు.

పేదలకు మంచి చేసే యజ్ఞం సత్ఫలితాలను ఇస్తోంది

ఇప్పటివరకు 4.54 లక్షల మంది సకాలంలో రుణాలు చెల్లించి మళ్లీ రూ.10 వేలు, ఆపై రుణాలుగా అందుకుంటున్నారని సీఎం జగన్ తెలిపారు. సకాలంలో చెల్లించిన వారికి రూ. 13 వేల వరకూ వడ్డీ లేని రుణమని, జగనన్న తోడు ద్వారా లబ్ధిపొందిన వారిలో 80 శాతం అక్కా చెల్లెమ్మలే ఉన్నారని పేర్కొన్నారు.

దేశమంతా ఒక వైపు ఏపీ మరోవైపు: సీఎం

దేశంలో ఎక్కడా జరగడం లేదు. దేశం మొత్తం ఒకవైపు ఉంటే.. ఏపీ మరోవైపున ఉందన్నారు. ఈ స్థాయి లో రుణాలు ఇప్పించడం దేశంలోనే ఒక అరుదైన ఘటన అన్నారు.

## ప్రతిపక్ష పార్టీల కూటమి పేరు..
# "ఐ ఎన్ డి ఐ ఎ"



న్యూఢిల్లీ : 26 ప్రతిపక్ష పార్టీల కూటమికి మంగళవారం కొత్త పేరు ప్రకటించారు. ప్రతిపక్ష కూటమిని భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి (ఇండియా)గా పిలవనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని గద్దె దించేందుకు 26 ప్రతిపక్ష పార్టీలు సోమవారం సమావేశమైన సంగతి తెలిసిందే. మంగళవారం కర్ణాటక రాజధాని బెంగళూరులో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ కూటమి పేరును ఇండియాగా మారుస్తున్నట్లు ప్రకటించారు. ఈ పేరును కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సూచించినట్లు తెలిపారు. త్వరలో ముంబయిలో సమావేశం కానున్నట్లు ఖర్గే వెల్లడించారు. సీట్ల పంపకాలు, ప్రచార నిర్వహణ సంబంధిత అంశాలపై ఆ సమావేశంలో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ఖర్గే ప్రకటన అనంతరం ఈ వివరాలను బీహార్ ముఖ్యమంత్రి, జెడి(యు) అధ్యక్షుడు నితీష్‌కుమార్ కూడా ట్విటర్‌లో పోస్ట్ చేశారు.

# వచ్చే ఎన్నికల్లో జనసేన, బిజెపి, టిడిపి కలిసి పోటీ చేసే అవకాశం: పవన్

ఢిల్లీ: వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కలిసి పోటీ చేసే అవకాశం ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్డీఏ సమావేశంలో పాల్గనేందుకు ఢిల్లీ వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలను బట్టి సీఎం ఎవరనేది నిర్ణయిస్తామమని స్పష్టం చేశారు. తమకు అండగా నిలిచేవారు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.



## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే ప్రతిపక్షాల సమావేశం :ఖర్గే



బెంగళూరు : వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఓడించాలనే లక్ష్యంతో దేశంలోని 26 ప్రతిపక్ష పార్టీలు బెంగళూరులో సమావేశమైన సంగతి తెలిసిందే. రెండోరోజు (మంగళవారం) కొనసాగుతున్న ప్రతిపక్షపార్టీల సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేశారు. ఆయన ప్రసంగంలో 'దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే ప్రతిపక్ష పార్టీల సమావేశం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించే వ్యూహాలపైనే ప్రతిపక్షపార్టీలు చర్చించుకోవడం జరుగుతుంది అని ఖర్గే అన్నారు. ఈ సందర్భంగా ఆయన 'దేశంలో అధికారంలోకి రావాలని, ప్రధాని పదవి చేపట్టాలని కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదు. ఈ సమావేశంలో మా ఉద్దేశం మాకు అధికారం దక్కడం కాదు.. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయాన్ని రక్షించడమే ధ్యేయం' అని అన్నారు.

కాగా, రాష్ట్రస్థాయిలో ప్రతిపక్షపార్టీల మధ్య విభేదాలు ఉన్నాయని ఖర్గే ఎత్తిచూపారు. అయితే ఆ విభేధాలు సైద్ధాంతికమైనవి కావు అని ఆయన అన్నారు. ద్రవ్యోల్బణం కారణంగా కష్టాలు పడుతున్న సామాన్యులు, మధ్యతరగతి ప్రజల కోసం, నిరుద్యోగంతో బాధపడుతున్న మన యువత కోసం పేదలు, దళితులు, ఆదివాసీలు.. నిశ్శబ్ధంగా నలిగిపోతున్న మైనార్టీ హక్కులు.. ప్రజల ప్రయోజనాల కోసం ప్రతిపక్షపార్టీల మధ్య ఉన్న ఈ విభేదాలు పెద్దవి కావు' అని ఖర్గే అన్నారు.

## విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం: గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్




అనంతపురం, జులై 17 : శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో 21వ స్నాతకోత్సవం సోమవారం కన్నులపండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కులపతి హెూదాలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ యం.గౌతమి, ఎస్కేయూ వైస్ ఛాన్సర్ ప్రొ.మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, సెంటర్ యూనివర్సిటీ విసి కోరీ, స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు మరియు దివ్యజ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత మహంతేష్. జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ రంగ జనార్ధన్, యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. (మిగతా 2లో..)

# ఇప్పటిదాకా ఓ లెక్క.. ఇప్పటినుంచి మరో లెక్క..
# వైసీపీలో కాకరేపుతున్న పందెం కోళ్లు..



అమరావతి: ఇప్పటిదాకా ఒక లెక్క..ఇప్పటి నుంచి ఇంకో లెక్క.. తగ్గదేలే అంటూ.. ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి కాకినాడ జిల్లాలోని జగ్గంపేట పందెం కోళు ... సై అంటే సై అంటూ.. ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ అగ్గి రాజేస్తున్నాయి.. దీంతో జగ్గంపేట వైసీపీలో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఎమ్మెల్యే, మాజీ మంత్రి వర్గాలు రెండుగా చీలాయి. రాబోయే ఎన్నికలకు ఎవరికి వారు అత్మీయ సమ్మేళనాలు, హాట్ హాట్ కామెంట్లతో రాజకీయం రక్తి కట్టిస్తున్నారు. అంతేకాదు వచ్చే ఎన్నికలకు ఎవరి వ్యూహాలను వాళ్లు సిద్ధం చేసుకుంటున్నారు. చంటిబాబు, తోట నరసింహం మధ్య వార్ ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. తాజాగా ఆత్మయసమ్మేళం నిర్వహించిన తోట నరసింహం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవినీతీపై ప్రశ్నించే అర్హత చంటిబాబుకు లేదన్నారు. తనని అవినీతిపరుడని విమర్శిస్తే నియోజవర్గం ప్రజలే వాళ్లను చెప్పుతో కొడతారన్నారు. అటు తోట నరసింహం కొడుకు రాంజీ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. తను ఒక్కమాట వదలాల్సి వచ్చిందన్న ఆయన.. రెండోసారి చెప్పదల్చు కోలేదన్నారు రాంజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబుకి తనదైన స్టయిల్‌లో వార్నింగ్ ఇచ్చారు. పదవులు ఉన్నాయి కదా అని ఏది పడితే అది మాట్లాడితే కుదరదన్నారు. నూటికి నూరు శాతం తోట నరసింహం గారే పోటీలో ఉంటారన్న రాంజీ 10 ఏళ్లయిన 20 ఏళ్లయినా మీ తాట తీయడానికైనా ఆయన పోటీలో ఉంటారన్నారు.అయితే, ఎన్నికలకు చాలా సమయం ఉండటం.. ఇప్పుడే అధికార పార్టీలో పోరు ముదురుతుండటం.. కాకినాడ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

జై భీమ్


రిజర్వేషన్స్ కావాలా....?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కావాలా....?
ఆలోచించండి!
- 1951 లో ఇండియా జనాభ 37 కోట్లు
- 2021 ఇండియా జనాభా 139 కోట్లు
- 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి BC 41% ,SC 20%, ST 9%, OC 30%
- ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%

ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి

# జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష సానుకూలంగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



మచిలీపట్నం కలెక్టరేట్ జూలై 18:ప్రజాపాలన:జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాల కింద వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్ నుండి క్షేత్రాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష,ఆడుదాం ఆంధ్ర తదితర కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14 మండలాల్లో జగనన్నకు చెబుదాం కింద వచ్చిన అర్జీలను సరిగా పరిశీలించకనే పరిష్కరించినట్లు చూపుతున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని స్పష్టం చేస్తూ ఇకపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సరైన పరిష్కారం చూపాలన్నారు. పరిష్కరించిన ప్పటికీ మళ్లీ వచ్చిన అర్జీలను మండల ఆడిట్ బృందాలు జాగ్రత్తగా పరిశీలించి వచ్చిన సమస్యను ఏ విధంగా పరిష్కరించారో, సమాధానం సరిగా ఉందా లేదా చూడాలన్నారు. సంబంధిత అర్జీదారులతో మాట్లాడి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. వచ్చేవారం మరల సమీక్షించడం జరుగుతుందని ఆలోగా అన్ని అర్జీలు పూర్తి స్థాయిలో పరిష్కారం చేయాలన్నారు. అర్జీదారుడు ఏమి కావాలని కోరుతున్నారో అంతమేరకే సమాధానం చెప్పాలని అనవసరమైన విషయాలు ప్రస్తావించరాదని స్పష్టం చేశారు. కింది స్థాయి అధికారులతో పాటు గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందికి ప్రజల సమస్యలకు సరైన పరిష్కారం ఏ విధంగా చూపాలో అనే అంశాల పైన సరైన శిక్షణ ఇవ్వాలన్నారు. సంబంధం లేని దరఖాస్తు ఏదైనా ప్రభుత్వ శాఖకు వచ్చినప్పుడు వారికి సంబంధించినది కాదని ముందుగానే చెప్పాలన్నారు. ఎటువంటి ఆలస్యం చేయరాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మూడు అంశాల పైన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అసంతృప్తి వ్యక్తం అవుతుందని తెలిపారన్నారు. అందులో అర్జీ వచ్చిన వెంటనే దానిపై దృష్టి సారించకుండా ఆలస్యంగా పరిశీలించి తొందరపడి సరిగా చూసుకోకుండా పరిష్కరించామని అర్జీలను ముగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తుందన్నారు. వచ్చిన అర్జీలను చాలా శ్రద్ధగా పరిశీలించి ప్రణాళిక ప్రకారం క్రమం తప్పకుండా గడువు మీరకుండా సకాలంలోనే పరిష్కరించుకుంటూ పోవాలన్నారు. కొందరు కోరింది ఒకటైతే ఇంకొక సమాధానం తో తప్పుగా సమాధానాలు పంపించి అర్జీలను ముగిస్తున్నారన్నారు. ఆ విధంగా చేయడం చాలా తప్పని స్పష్టం చేశారు. అర్జీలకు సంబంధించి కోర్టు కేసులు ఉన్నాయని చెప్పి అర్ధాంతరంగా అర్జీలను ముగించడం సరైనది కాదని కోర్టు కేసులను పరిశీలించి సరైన విధానంలో పరిష్కారం చూపాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్ సి ఎస్ డి సి శివ నారాయణ రెడ్డి, డి ఎల్ డి ఓ సుబ్బారావు, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాదు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యాన అధికారి జ్యోతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి పలువురు ఎంపీడీవోలు తహసిల్దార్లు మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు

**నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టి సారించాలి**

మచిలీపట్నం నియోజకవర్గ సమస్యలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ లో మచిలీపట్నం నియోజకవర్గ సమస్యలపై కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రితో బుధవారం జరగబోయే సమావేశానికి ముందుగా సిద్ధపడే విషయాలకు సంబంధించి స్థానిక శాసనసభ్యులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) తన నియోజక వర్గంలో వివిధ ప్రజా సమస్యల పరిష్కరించాలని జిల్లా కలెక్టరును కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని అధికారులతో మాట్లాడుతూ, జగనన్న ఇళ్లకు సంబంధించిన లేఔట్లు, కాలనీలకు సంబంధించిన వివిధ సమస్యలు, నియోజకవర్గంలో భూ సేకరణకు సంబంధించిన విషయాలు, మచిలీపట్నం పోర్టుకు సంబంధించిన భూ సేకరణ అంశాలు, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఇళ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులు ఎంచుకున్న ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే కట్టించనున్న ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, ఆర్డీవో ఐ. కిషోర్, తహశీల్దార్ శ్రీవిద్య, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 2024 ఎన్నికలలో వైసీపీకి 175 కి 175 సీట్లు రావడం ఖాయం

### ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చిన వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు



చీరాల,జూలై 18, ప్రజాపాలన : ప్రజా సంక్షేమ పాలన అందజేస్తున్న వైసీపీ కి, 2024 ఎన్నికలలో, 175 కి 175 సీట్లు ఖాయమన్న ఆత్మ విశ్వాసాన్ని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ వెలిబుచ్చారు. చీరాల మండలం ఈపురుపాలెం-4 గ్రా మసచివాలయం, బోయినవారిపాలెం పరిధిలో జరిగిన, జగనన్న సురక్ష కార్యక్రమంలో వైసిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి ఇంచార్జ వెంకటేష్ మాట్లాడుతూ, ఏ రాష్ట్రంలో కనీ వినీ ఎరుగని రీతిలో, ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా, ప్రజా సం క్షేమ పథకాలను నిరంతరం అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. జగన్ పాలన పట్ల ప్రజలలో కనిపిస్తున్న, విశేషమైన సానుకూల స్పందన, రాబోయే ఎన్నికలలో వైసిపి 175 కి, 175 సీట్లలో అత్యధిక మెజార్టీతో గెలుస్తుందనడానికి నిదర్శనమన్నారు. బోయినవారిపాలెం సచివాలయ పరిధిలో, 2276 సర్టిఫికెట్లు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే నిధులతో బోయినవారి పాలెంలో, 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబడుతున్న, సిమెంట్ రోడ్డు శంఖుస్థాపన కార్యక్రమంలో, వైసిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి శంఖు స్థాపన చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమ సందర్భంగా, దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు, ధ్రువీకరణ పత్రాలను అప్పటికప్పుడే, అక్కడే అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ సత్తార్, ఎంపీడీఓ నేతాజీ, తహసీల్దార్ ప్రభాకరరావు, ఆర్బికె చైర్మన్ కావూరి రమణా రెడ్డి, పి.ఎ.సి.ఎస్.అధ్యక్షులు బోయిన కేశవులు, యర్రాకుల బాపిరాజు, కోటి రవి, చప్పిడి వెంకటేశ్వర్లు, బోయిన శ్రీనివాసరావు, జంగిలి వాసు, నక్కల యానాదిరావు,బోయిన సుబ్బారావు, బిట్రా శ్రీనివాసరావు, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, ఏపీఎం సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ మండల కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని వినియోగించుకుని సత్ఫలితాలు పొందండి: ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



గోకవరం జులై 18 ప్రజాపాలన జగనన్న సురక్ష పథకాన్ని వినియోగించుకుని సత్ఫలితాలు పొందాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కృష్ణుని పాలెం తంటి కొండ గ్రామాలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయా గ్రామాల సర్పంచులు రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు, బదిరెడ్డి సత్యనారాయణమ్మ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 11 రకాల పౌర సేవలను ప్రజలకు ఉచితంగా అందజేస్తుందని లబ్ధిదారులు ఈ జగనన్న సురక్ష పథకాన్ని వినియోగించుకుని సంబంధిత సేవలను పొందడంతో పాటు వాటికి సంబంధించిన ధృవ త్రాలను కూడా ఉచితంగా పొందవచ్చని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువపత్రాలను ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు, గోకవరం జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మడికి మైనర్ బాబు, మండల అభివృద్ధి అధికారిని పద్మజ్యోతి, తాసిల్దార్ సుగుణ, పలువురు వివిధ శాఖల అధికారులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సమాజ సేవ చేయడమే హెచ్ఆర్సీఐ లక్ష్యం




బాపట్ల ప్రజాపాలన జులై 18:హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్ మంగళవారం నాడు బాపట్ల జిల్లా కారంచేడు లో గల హెచ్ఆర్సీఐ నేషనల్ ఆఫీసు నందు తెలంగాణ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కమిటీ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా సభ్యుల సమావేశం జరిగింది. నేషనల్ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడైతే జరుగుతుందో అక్కడ మన సంస్థ బాధితునికి అండగా ఉండి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని చెప్పారు, మనం చేసే సమాజ సేవ కు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు,సమాజ సేవ చేయడమే హెచ్ఆర్సిఐ లక్ష్యం అని వారు అన్నారు. తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ బేతు తిరుమల రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి జిల్లాకి 9 మంది చొప్పున అపాయింట్ చేసి రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో 300 మంది సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పినారు తెలంగాణ రాష్ట్రం నుంచి మన సంస్థకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా నూతనం జాయిన్ అయిన వారికీ సంస్థ ఐ డి కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నర్సింహారావు, నేషనల్ ట్రెజరర్ అనిల్ బాబు, తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ బేతు తిరుమల్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లం రాజు, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్లు రంగు శ్యాంసుందర్, చాడ రవీంద్రారెడ్డి, ఏపీ స్టేట్ ఉమెన్ ప్రెసిడెంట్ కొండ జయలక్ష్మి, ఏపీ లీగల్ సెక్రెటరీ రాజ్యలక్ష్మి, ఏపీ జాయింట్ కన్వీనర్ సుభాన్ ఖాన్, బాపట్ల జిల్లా ప్రెసిడెంట్ శివ నాగేశ్వరావు, గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ పల్నాటి నాగరాజు, గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ బాలస్వామి, బాపట్ల జిల్లా యూత్ ప్రెసిడెంట్ మోహన్ కృష్ణ, బాపట్ల జిల్లా మీడియా సెక్రెటరీలు కొత్త మల్లికార్జున రావు, వీరభద్ర రావు పాల్గొన్నారు.

## పేదోడి వైద్యానికి భరోసా ఆరోగ్య శ్రీ: శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ యండి డాక్టర్ తాడివలస దేవరాజు



చీరాల,జూలై 18, ప్రజాపాలన : హెర్నియా సమస్యతో బాధపడుతున్న వారు, నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్యశ్రీ వైద్య సేవల ద్వారా, ఉచిత వైద్యాన్ని చేయించుకోవాలని డాక్టర్ గవిని లక్ష్మీ నారాయణ సూచించారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్‌లో మంగళ వారం నిర్వహిం చిన, ఉచిత హెర్నియా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 53 మందికి ఉచితంగా కన్సల్టేషన్, రక్త పరీక్షలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని, అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా, ఉచితంగా ఆపరేషన్స్ చేస్తున్నామని, శ్రీ కామాక్షి కేర్ హాస్పటల్ ఎం.డి.డాక్టర్.తాడి వలస దేవరాజు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యం.డి.డాక్టర్.దేవరాజు మాట్లాడుతూ, అన్ని రకాల ఎముకల ఆపరేషన్లు, జనరల్ అండ్ లాప్రోస్కోపి ఆపరేషన్లు, కిడ్నీ రాళ్ల ఆపరేషన్లు, చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లను, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా, చీరాలలోనే శ్రీ కామాక్షి కేర్ హాస్పటల్ లో ఉచితంగా చేస్తున్నామని తెలియజేశారు. పేషెంట్ చేరిన 24 గంటల లోపే, ఆపరేషన్స్ కు సంబంధించిన అనుమతులను, ట్రస్ట్ అందజేస్తుందని తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలను, బాపట్ల, పర్చూరు, చీరాల నియోజక వర్గాల ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనరల్ అండ్ లాప్రోస్కోపి సర్జన్ డాక్టర్ గవిని. లక్ష్మీనారాయణ,ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ చైత న్య చౌదరి, హాస్పటల్ జీ.యం.తాడివలస సురేష్, ఆరోగ్యమిత్ర అనిల్, బోయాజ్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ మద్యం పట్టివేత

నూజివీడు, జూలై 18, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు స్పెషల్



ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో జరిపిన దాడుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను రవాణా చేస్తూ పట్టుబడినట్లు నూజివీడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ టి గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు జరిపిన దాడుల్లో ఖమ్మం జిల్లా వేంసూరు మండలానికి చెందిన పంది శివకృష్ణ అనే వ్యక్తి టాటా మ్యాజిక్ వాహనంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రవాణా చేస్తూ పట్టుపడినట్లు తెలిపారు. తెలంగాణ మద్యం ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ 180 (ఎంఎల్) 288 బాటిల్స్, 24 కింగ్ ఫిషర్ బీర్లను స్వాధీనం చేసుకుని, అతని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, మద్యాన్ని రవాణా చేయడానికి ఉపయోగించిన టాటా మ్యాజిక్ వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే ఈ కేసులోని వ్యక్తికి మద్యం సప్లై దారుడైన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వేంసూరు మండలానికి చెందిన పంతంగి చెన్నకేశవులను కూడా ఈ కేసులో %ూ%2 గా చేర్చడమే అతన్ని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు.

## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యం.- వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు



చీరాల,జూలై 18, ప్రజాపాలన : రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలన్నా, అది కేవలం వైసిపి పరిపాలనలో, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ అ న్నారు. చీరాల మండలం ఈపురుపాలెం-3 గ్రామ సచివాలయం పరిధిలో, జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైసిపి ఇంచార్జ్ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, ఈ సచివాలయ పరిధిలో 2276 సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సర్టి ఫికెట్స్ మంజూరులో, జిల్లాలో మూడోస్థానంలో ఈపూరుపాలెం ఉందని,అధికారులను,సచివాలయ సిబ్బందిని,వాలంటీర్లను అభినందించారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా, పథకాల ద్వారా, 2 కోట్ల 70 లక్షల రూపాయల అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఈపూరుపాలెంలో ఇటీవల రోడ్డుయాక్సిడెంట్‌లో గెల్లి హరిబాబు మృతి చెందగా, ఆయన కుమార్తె పద్మప్రియకి, 5లక్షల రూపాయల చెక్కును, వెంకటేష్ చేతుల మీదుగా అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా, దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు, ధ్రువీకరణ పత్రా లను అక్కడికక్కడే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు,స్పెషల్ ఆఫీసర్ సత్తార్, తహసీల్దార్ ప్రభాకరరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి, జడ్పీటీసీ ఆకురాతి పద్మిని, బిట్రా శ్రీనివాసరావు, గట్టు మోహన్ రావు, ముట్టె శేషు, దేవరపల్లి నరేష్, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, ఇనుకోటి వెంకటేశ్వర్లు, షేక్ నూర్, బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, ఏపీఎం సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ మండల కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది తది తరు లు పాల్గొన్నారు.

## విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం: గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న నేటి ముఖ్య అతిథి, వక్త డాక్టర్ మహంతేష్ జికె కి అభినందనలు. క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షుడిగా, అతను దృష్టి లోపం ఉన్న యువ ఆటగాళ్లను క్రికెట్‌ను కెరీర్‌గా కొనసాగించమని ప్రోత్సహించాడు. దేశంలోని అంధుల క్రికెట్‌కు మరింతగా అభివృద్ధి చెందడానికి మరియు మరింత గుర్తింపు పొందడానికి డాక్టర్ మహంతేష్ కృషి చేస్తున్నాడని కొనియాడారు. డిగ్రీలు పొందుతున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు. ఇందుకు మీ కృషి, అంకితభావం, అచంచలమైన నిబద్ధత మీ జీవితంలో ఈ కీలక క్షణానికి మిమ్మల్ని నడిపించాయన్నారు. విద్యార్థులు ఎన్నో రోజులు శ్రమించి సవాళ్లను అధిగమించి, మేధో పరిధులను విస్తరించి విజయవంతంగా పూర్తి చేశారన్నారు.

# తెదేపాతోనే మహిళా సాధికారత



నరసాపురం, జులై 18 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం మహిళలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మహిళా సాధికారత తెదేపాతోనే సాధ్యమని శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు ఎం.ఏ షరీఫ్ అన్నారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహిళా మహాశక్తి కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు ఎంఏ షరీఫ్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళాశక్తి కార్యక్రమాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మహానాడు వేదికగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మహిళల కోసం విడుదల చేసిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలలోకి తీసుకువెళ్లి వాటిని ప్రజలకు వివరించాలని వారు పార్టీ శ్రేణులకు సూచించారు. మహిళల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ మహిళా నేతలు పాల దుర్గా భవాని, కొలచన పద్మ, గుడాల సునీత, నేదుమూరి సావిత్రి, బస్వాని నాగమణి, మాజీ మహిళ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు దొంగ రామలక్ష్మి, మాంద్రు హేమలత, చెల్లబోయిన కనకదుర్గ, వాసంశెట్టి నాగలక్ష్మి, కొక్కిరిగడ్డ నాగమణి, పంపన శారద, పెచ్చేటి వెంకటలక్ష్మి, చెల్లుబోయిన దేవిశ్రీ, పెచ్చెట్టి నాగమణి, బర్రె రామలక్ష్మి, ముగాడ నాగమణి, విజయలక్ష్మి, జక్కం సుధారాణి, భారతి వెంకటలక్ష్మి, నాగిశెట్టి రమాదేవి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, వివిధ అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై డిఆర్డిఏ అవినీతి ముద్ర



బాపట్ల ప్రజాపాలన జులై 18: బాపట్ల జిల్లా డిఆర్డిఏ వైఎస్ఆర్ కెపి డిపార్ట్మెంట్ నందు కొత్తగా ప్రభుత్వము పీఎం ఎఫ్ఎంఈ మరియు పీఎం ఈజిపి పథకాల ద్వారా పేద ప్రజలను పారిశ్రామికవేత్తలుగా చేయుటకు ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకాలు పర్యవేక్షణ చేయుటకు బాపట్ల డిఆర్డిఏ దీనిని నిర్వహిస్తున్నారు. ఈ యొక్క పథకంనకు బ్యాంకు నుండి అనుమతి పొందవలసి ఉంటుంది. బ్యాంకు లోను నిమిత్తము ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయవలసి ఉంటుంది. సహజముగా ఈ యొక్క ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయుటకు ఆడిటర్ 500 నుంచి 650 రూపాయల వరకు తీసుకొని ఈ యొక్క ప్రాజెక్టు రిపోర్టు ఇస్తారు. కానీ బాపట్ల డి ఆర్ డి ఏ సిబ్బంది ఈ ప్రాజెక్టు కొరకు 2000 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఎవరైనా సభ్యులు బయట చేయించుకుంటే మేము వాళ్లకి ఈ లోను మంజూరు చేయుము తప్పనిసరిగా అందరూ మా దగ్గరే ఈ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసుకోవాలి. అని డి పి యం ఎల్ హెచ్ ఆచారి గారు మరియు ఏపియం యల్ హెచ్ ఫణి మండల సిబ్బందికి తెలియజేయడం జరిగినది . కానీ అన్ని మండలాల్లో ఉన్న ఏపిఎం మరియు సిసి లు మా మండలాలలో ఈ యొక్క ప్రాజెక్టు రిపోర్టు 600 రూపాయలకే చేస్తారు. సభ్యులు ఒప్పుకోవడం లేదు మేము చేయించుకుంటాము .అని చెప్పినా కూడా వీరు ఒప్పుకోలేదు . దీని నిమిత్తం నేను ఏపిఎం ఎల్ హెచ వారిని అడగగా అతను నాకేమీ తెలియదు అంతా డీపీఎం ఎల్ హెచ్ వారిని అడగండి అని సమాధానం చెప్పడం జరిగినది .అదేవిధంగా డిపిఎం ఎల్ హెచ్ వారిని అడగగా నాకు తెలీదు పిడి వసూలు చేయమన్నాడు మీరు ఏదైనా ఉంటే పిడి ని అడగండి అని చెప్పడము జరిగినది . ఇంకా ఇవే కాకుండా బాపట్ల జిల్లా డిఆర్డిఏ ఆఫీస్ నందు అనేకమైనటువంటి అవినీతి అక్రమాలు జరుగుతున్నవన్నీ మా దృష్టికి రావడం జరిగినది. ముందుగా ఈ ప్రాజెక్టు రిపోర్ట్ కు 2000 రూపాయలు వసూలు చేయటం గురించి బాపట్ల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి పేద ప్రజలకు న్యాయం చేయమని కోరటం జరుగుతుంది అని బహుజన సమాజ్ పార్టీ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చెర వినయ్ రాజు అన్నారు.

## వైసిపి ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు రేమల్లికి పితృ వియోగం



గుడివాడ : పట్టణ వైసీపీ ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పసి) తండ్రి రేమల్లి గాబ్రియేల్ మంగళవారం స్థానిక పెద్దఎరికిపాడులోని అయన స్వగృహంలో అనార్యోగంతో మృతి చెందాడు. అయనకు ముగ్గురు కూమార్లు, 1కుమారై ఉన్నారు. రేమల్లి నీలాకాంత్(పసి)ని వైపిపికి చెందిన రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి శివసుబ్రహ్మణ్యం(చంటి), నందివాడ ఎంపిపి పేయ్యల ఆదాం, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, నాయకులు ఏలిషా, వెంపటి సైమన్, విక్టర్‌పాల్, తదితరలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వానిది దుర్మార్గపు పాలన

### బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమిది
### వాలంటీర్ల వ్యవస్థపై బురద చల్లడం దుర్మార్గం
### ఫణిదములో 507 దరఖాస్తులకు నూరు శాతం పరిష్కారం
### " జగనన్న సురక్ష" కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి: ప్రజాపాలన : గత ప్రభుత్వం దుర్మార్గంగా పరిపాలించబట్టే సాగనంపారని, ఈ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉందని, గత నాలుగేళ్లలో మీ కుటుంబానికి మేలు జరిగిందని భావిస్తేనే ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం మండలంలోని ఫణిదం గ్రామంలో జరిగిన ''జగనన్న సురక్ష'' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ వాలంటీర్లు, సచివాల వ్యవస్థలు రెండు సమన్వయంతో సక్రమంగా పనిచేస్తున్నాయి... కాబట్టే సుపరిపాలన అందుతుందని, ఆదర్శవంతంగా నిలబడిందని ఇలాంటి సంస్కరణల వ్యవస్థలపై జనసేన అధినేత పవన్ దారుణంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతి వ్యవస్థలోనూ చిన్నచిన్న పొరపాట్లు ఉంటాయని, వాటిని బూచిగా చూపి వ్యవస్థ మొత్తం పై బురద చల్లటం హేయమన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ యంత్రాంగం అంతా మీ ఇంటికి వచ్చి, మీ తలుపు తట్టి, మీ సమస్యలను ఏంటో అడిగి, పరిష్కారం చూపి, అవసరమైన ధృవీకరణ పత్రాలు ఇంటి వద్ద అందించే బృహత్తర కార్యక్రమమే "జగనన్న సురక్ష" అన్నారు. ఫణిదం గ్రామంలో రెండు సచివాలయాల పరిధిలో 1858 కుటుంబాలు ఉండగా, 1596 కుటుంబాలను (85%) సర్వే చేసి 500 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. వీటోలో 507 అర్జీలను పరిష్కరించి నూరు శాతం ఫలితాలతో ఉత్తమంగా ఫణిదం సచివాలయ సిబ్బంది సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాబురావు, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తం రావు, పక్కాల సూరిబాబు, సర్పంచ్ వేమవరపు బుల్లిబాబు, ఎంపీటీసీలు ఇన్నమ్మ, రాహేలమ్మ ,నాయకులు షేక్ ఎలవర్తి పాటి ఈసా, కార్యదర్శి దాచేపల్లి వీరాంజనేయులు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఉన్నారు.

## తక్కువ రేట్లకే బియ్యం, కందిపప్పు, టమాటా: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ: బహిరంగ మార్కెట్ ధరలకన్నా తక్కువ ధరలకు నిత్యావసరాలను సామాన్యులకు అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టినట్లు ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. పాయకాపురం రైతు బజార్లో బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాలను స్థానిక కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మితో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి.. సబ్సిడీపై నాణ్యమైన బియ్యం, టమాటా, దేశవాళి కందిపప్పు వంటి సరుకులను తక్కువ ధరకు ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు మల్లాది విష్ణు తెలిపారు. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కిలో టమాటా రూ.50., కిలో సోనా మసూరి బియ్యం రూ.49., బి.పి.టి. రకం కేజీ రూ. 46., కందిపప్పు రూ. 135 చొప్పున విక్రయిస్తున్నట్లు వివరించారు. ఈ కేంద్రాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతు బజార్లలో తూనికలు, ధరల పట్టికలను మల్లాది విష్ణు పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు తక్కువ ధరకు అందుతున్నదీ, లేనిదీ వినియోగదారులతో మాట్లాడి తెలుసుకున్నారు. బోర్డులపై రాసిన ధరలు అందరూ పాటించాలని ఎలాంటి వ్యత్యాసాలు రాకూడదని దుకాణదారులకు సూచించారు. ప్రతి దుకాణం వద్ద శుభ్రత పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్ఓ మోహన్ బాబు, ఏఎస్ఓ(సర్కిల్-3) ధనుంజయరెడ్డి, ఏఎస్ఓ(సర్కిల్-1) శ్రీలక్ష్మి., ఆర్ఐ శరత్ బాబు, నాయకులు అలంపూరు విజయ్ కుమార్, రామిరెడ్డి, బోరా బుజ్జి, హైమావతి, సుభాని, వీరంకి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకట ప్రతాప్



ఆగిరిపల్లి, ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధి చొప్పర మెట్ల గ్రామ పంచాయతీలో మంగళవారం నూజివీడు శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయంనో ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో విద్యా వైద్య రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడమే కుండ రైతన్నలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని అన్నారు . టిడిపి వారు ఎన్ని కుట్రలు పన్నిన ,ఎన్ని కుతంత్రాలు చేసిన , నిరుపేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు ఆగవని , పుట్టించిన ఉత్సాహంతో సంక్షేమం పరుగులు పెడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మచ్చా హరి బాబు ,మండలం పార్టీ అధ్యక్షులు పల్లగాని నరసింహారావు , జడ్పిటిసి వీరబాబు, మండలం ఎంపీపీ గోళ్ళ అనూష , వైస్ ఎంపిపి గెడ్డం సాంబశివరావు , మండల సచివాలయాల కన్వీనర్ నండూరి భాస్కర రావు , కలటూరు గ్రామ సర్పంచ్ రాఘవరపు సురేష్ , గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లగాని వెంకట కోటేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ వాకసకేశ్వరావు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పొడుగు పాలెం లో ముగిసిన ఆరోగ్య సర్వే



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూలై 18 : ఆనందపురం మండలం ఆనందపురం పంచాయతీ పొడుగు పాలెం గ్రామంలో 6వ విడత జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నిర్వహిం చారు. ఈనెల 15వ తేదీ నుండి ఆనందపురం పీహెచ్సీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకు న్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలతో పాటు క్షేత్రస్థాయిలో అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. బీపీ,సుగర్,ఎత్తు, బరువులను పరీక్షించారు. మండలానికి ఒక గ్రామాన్ని సర్వేకు ఎంపిక చేశారు. దీనిలో భాగంగా పొడుగు పాలెం గ్రామాన్ని ఎంపిక చేసిన అధికారుల బృందం స్థానిక సిబ్బందితో కలిసి సర్వే చేపట్టారు. ప్రతీ సర్వే అధికారికి 22 ఇళ్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం గంగునాయుడు , డాక్టర్ సహనాజ్ సాదియా , ఎస్ ఓ మురళీకృష్ణ, సి హెచ్ ఓ సాంబమూర్తి హెచ్ వి పార్వతమ్మ, ఏఎన్ఎం పైడ్రాజు,హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అమెరికా పర్యటన ముగించుకుని విధులకు హాజరైన కొమ్మినేని శ్రీనివాస రావు



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జూలై.18లి: ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ నుండి ఈ నెల 2న "నాటా అవార్డు ఇన్ జర్నలిజం ఎక్సలెన్సీ 2023" అవార్డు అందుకుని సి.ఆర్. అకాడమీ చైర్మన్ విధులకు హాజరైన కొమ్మినేని శ్రీనివాస రావు ను ఆ సంస్థ సెక్రెటరీ మామిడిపల్లి బాల గంగాధర తిలక్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ఉద్యోగులు ఎస్. శ్రీనివాస జీవన్, ఎం.ఎస్.ఎన్ .మూర్తి, కలమండ శరత్ బాబు, లోవరాజు, ఇతర సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జర్నలిజం లో 46 ఏళ్ళ అనుభవం కలిగి, విలువలకు దర్పణంగా నిలబడిన కొమ్మినేని శ్రీనివాస రావు కు 2023 సంవత్సరానికి ఈ అవార్డు దక్కడం గర్వకారణమని తిలక్ అన్నారు.అనంతరం సత్తెనపల్లికి చెందిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ కౌన్సిల్ మెంబర్ ఎస్.సి.ఎం. చిన సుభాని, పెద సుభానీ చైర్మన్ కలిసి "నాటా అవార్డు ఇన్ జర్నలిజం ఎక్సలెన్సీ 2023" పురస్కారం పొంది తిరిగి వచ్చినందుకు కొమ్మినేని శ్రీనివాస రావును సత్కరించారు.అనంతరం పెన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బడే ప్రభాకర రావు, ట్రెజరర్ టి.వి. రంగారావు, సెక్రెటరీ సుమ ఉపేందర్ లు కొమ్మినేని శ్రీనివాసరావు ను సత్కరించారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 19, జులై 2023**

## మళ్లీ విపక్షాల సమైక్యతా సీజన్!

నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఏ విధంగానైనా పడగొట్టడానికి ప్రతిపక్షాలన్నీ చేతులు కలుపుతున్నాయి. ఇందులో భాగంగాగానే అవి బెంగళూరులో సమావేశమవుతున్నాయి. 2019 ముందు కూడా అవి ఇదే విధంగా సమాలోచనలు జరిపి మోదీ ప్రభంజనాన్ని తట్టుకోవడం తమ వల్ల కాదని అస్త్ర సన్యాసం చేశాయి. ప్రధానమంత్రి పదవికోసం కనీసం ఐదారుగురు నేతలు పోటీపడడంతో వారి మధ్య ఐక్యత సాధ్యపడలేదు. అప్పుడు ఢిల్లీలోనూ, పార్లమెంట్ అనెక్సీలోనూ పోగయిన నేతల్లో అనేక మంది ఇప్పుడు అస్త్రసన్యాసం చేశారు. ఆనాటి ప్రతిపక్ష సమావేశాల్లో పాల్గొన్న జనతాదళ్ (ఎస్) నేత దేవేగౌడ ఇప్పుడు బెంగళూరులో విపక్ష సమావేశాలకు దూరంగా ఉన్నారు. ఇదొక ఫోటోల కోసం జరిగిన సమావేశం అని బీజేపీ అప్పుడు అభివర్ణించింది. ఇప్పుడు కూడా ప్రతిపక్షాలు సమావేశమయ్యేది కేవలం ఫోటోలకోసమే కాని వారు సాధించేది ఏమీ ఉండదు. బీజేపీతో జాతీయ స్థాయిలో రెండుసార్లు హోరాహోరీ తలపడ్డా లోక్‌సభ సీట్లలో కనీసం పది శాతం కూడా సాధించలేని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కోరలు తీసిన పాములా ప్రాంతీయ పార్టీల కబంధ హస్తాల్లో చిక్కుకుపోయింది. నితీశ్ కుమార్, అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ లాంటి నేతలు ఇప్పుడు కాంగ్రెస్‌ను శాసిస్తున్నారు. నిన్నటి వరకూ ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని నోటికొచ్చినట్లు దూషించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఆ పార్టీకి దాసోహమైనట్లు స్పష్టమవుతోంది. తమ మనుగడ కోసం ప్రాంతీయ పార్టీలు ఏమి చెప్పినా అందుకు అంగీకరించి ఆ పార్టీలు తనకు మిగిల్చిన సీట్లలో పోటీ చేయాల్సిన దుస్థితిలో కాంగ్రెస్ పడింది. దేశంలో ఇప్పుడు రెండు కూటములు ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఒకటి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో అత్యంత బలోపేతంగా ఉన్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డీఏ). ఈ కూటమిలో భారతీయ జనతా పార్టీయే మెజారిటీ పార్టీ. బీజేపీకి దేశ ప్రజల్లో ఉన్న జనాదరణ, వివిధ రాష్ట్రాల్లో ఆ పార్టీ విస్తరణ చూసి ఆయా రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతీయ పార్టీలు బీజేపీతో చేతులు కలిపేందుకు ముందుకు వస్తున్నాయి. శివసేన, ఎన్‌సీపీ లాంటి పార్టీల్లో కూడా శాసనసభ్యులు తమ నాయకత్వాలను ధిక్కరించి మరీ బీజేపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధపడ్డారు. తన విధానాలను అనుసరించేందుకు సిద్ధపడ్డ పార్టీలనే భారతీయ జనతా పార్టీ తనతో పాటు కలుపుకుంటుంది. ఏ పార్టీ బీజేపీని శాసించడానికి, తమ ప్రయోజనాలకోసం బీజేపీని ఉపయోగించుకోవడానికి అంగీకరించే ప్రసక్తే ఉండదు. మరోవైపు అత్యంత బలహీనంగా కనిపిస్తున్న ప్రతిపక్షాల శిబిరంలో అన్నీ స్వార్థ ప్రయోజనాలకోసం ఏకమవుతున్న పార్టీలే కనిపిస్తున్నాయి. అవినీతిలో చిక్కుకుపోయి, కుంభకోణాల్లో ఇరుక్కుని, అస్తిత్వ పరీక్షను ఎదుర్కొంటున్న పార్టీలన్నీ కాంగ్రెస్‌ను తమ చెప్పుచేతల్లో పెట్టుకుని నడిపించాలనుకుంటున్నాయి. తనకు నాయకత్వం కావాలని కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలకు ధైర్యంగా చెప్పుకునే స్థితిలో లేదు. ఈ పార్టీలన్నిటికీ ఇప్పుడు ఒకే ధ్యేయం. అది 2024 ఎన్నికల్లో ఏ విధంగానైనామోదీ ప్రభుత్వాన్ని దెబ్బతీయడమే. 2019కి ముందు ప్రతిపక్షాల పరిస్థితికీ, ఇప్పుడు వాటి పరిస్థితికీ మధ్య పెద్ద తేడా ఏమీ లేదు. పైగా అవి మరింత బలహీనపడ్డాయి. మోదీని ఢీ కొనడానికి వారి వద్ద ఎజెండా ఏమీ లేదు. 2014కు ముందు దేశంలో జరిగిన అభివృద్ధితో ఈ 9 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో ఏ మాత్రం పోల్చలేమని వారికి తెలుసు. 2014కు ముందు దేశంలో జరిగిన కుంభకోణాలు, అవినీతి, అరాచకాలు, హింసాకాండ గురించి వారికి, ప్రజలకు తెలియనిది కాదు. ఆ సమయంలో ఈశాన్య రాష్ట్రాలన్నీ హింసాకాండలో ఏ విధంగా రగిలిపోయాయో, కశ్మీర్, పంజాబ్, ఢిల్లీ తదితర ప్రాంతాలు ఏ విధంగా అల్లకల్లోలంగా మారాయో చరిత్రపుటల్లో నమోదైంది. వారు చేసిన తప్పుల వల్ల ప్రధానమంత్రి స్థాయి గల నేతలను కోల్పోవాల్సి వచ్చింది. ఇక మోదీ హయాంలో నెలకొన్న అవినీతి రహిత స్వచ్ఛమైన పాలన, జవాబుదారీ విధానం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరుకోవడం గురించి విమర్శించడం వారి తరం కాదు. ఇవాళ భారతీయుడు ఆత్మగౌరవంతో తలెత్తుకు తిరగడం, భారతీయ సంస్కృతికీ, జాతీయ వాదానికి ప్రపంచమంతా ఎనలేని గౌరవం పెరగడం గురించి కూడా వారికి తెలియనిది కాదు. మరి మోదీ గురించి విమర్శించడానికి వారి వద్ద ఏమున్నది? కేవలం తమ అవినీతి కార్యకలాపాలను కొనసాగించడానికి, కేసులనుంచి కాపాడుకోవడానికి వారు ఏకమవుతున్నారు. ఈ గుంపుకు అధికారమిస్తే దేశం మరోసారి కుక్కలు చింపిన విస్తరి అవుతుందనడంలో సందేహం లేదు. మోదీ పర్యటనలు భారతదేశ వ్యూహాత్మక స్వతంత్ర ప్రతిపత్తికి నిదర్శనం అని వేరే చెప్పనక్కర్లేదు. ఇవాళ అమెరికా మాత్రమే కాదు, రష్యాతో కూడా భారత్‌కు సత్సంబంధాలున్నాయి. అమెరికా నుంచి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఫ్రాన్స్‌ను సందర్శించడం ఆ వెనువెంటనే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు వెళ్లడం భారత స్వతంత్ర విదేశాంగ విధానాన్ని సూచిస్తున్నాయి. అమెరికాతో కుదుర్చుకున్న మాదిరే భారత్ ఫ్రాన్స్‌తో కూడా రక్షణ ఒప్పందాలను కుదుర్చుకున్నది. ఫ్రెంచ్ కంపెనీ సాఫ్రాన్, మన డీఆర్‌డీఓ కలిసి అధునాతన మధ్యతరహా యుద్ధ విమానాలకు జెట్ ఇంజన్లు అభివృద్ధిపరుస్తాయి. అదే విధంగా హెలికాప్టర్లు, సబ్‌మెరైన్ల నిర్మాణానికి ఫ్రాన్స్ సహకారం అందిస్తోంది. ఇప్పటికే ఫ్రాన్స్ నుంచి 26 రాఫెల్ యుద్ధ విమానాలు సరఫరా అవుతున్నాయి. అమెరికా మాత్రమే కాదు, ఫ్రాన్స్ కూడా సూపర్ కంప్యూటింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన టెక్నాలజీని భారత్‌కు అందించేందుకు అంగీకరించడం ఒక వినూత్న పరిణామం. దీనివల్ల మోదీ ఆశించిన ఆత్మనిర్భర భారత్ లక్ష్యం నెరవేరుతుంది. భారత్‌ను రక్షణ పరంగా పటిష్ఠం చేయడం మాత్రమే కాదు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత్ సహకారం తీసుకోవడం కూడా ఫ్రాన్స్‌కు అవసరం. అంతే కాదు, ఫ్రాన్స్ ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలు భారత్ కూడా ఎదుర్కొంటున్న విషయాన్ని మనం విస్మరించరాదు. ఇటీవల ఆ దేశంలో జరిగిన అల్లర్ల నుంచి భారతదేశం గ్రహించాల్సింది ఎంతో ఉన్నది. మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్ పర్యటన కూడా అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యం గలదిగా విదేశాంగ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఇరు దేశాల మధ్య ఇప్పటికే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఉన్న రీత్యా మోదీ తాజా పర్యటన ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసింది. మోదీ గౌరవార్థం బుర్జ్ ఆకాశ హర్మ్యంపై 'వెల్‌కమ్ ఆనరబుల్ ప్రైమ్ మినిస్టర్ నరేంద్రమోదీ' అంటూ ఆయన చిత్రంతో పాటు సందేశాన్ని ప్రదర్శించడం చెప్పుకోదగ్గ విషయం. ప్రపంచ దేశాల్లో భారత్ తలెత్తుకునేలా చేస్తూ ఖండాంతరాల్లో మన ఆత్మగౌరవాన్ని ఇనుమడింప జేస్తున్న మోదీ కృషికి సర్వత్రా గుర్తింపు లభిస్తుంటే మన దేశంలో చిన్నా చితక పార్టీలు సమావేశమై ఆయన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తుండడం చూసి జాలి వేయక తప్పదు.

# మూడవ ప్రపంచ దేశాల విదేశీ రుణం

అంటే ఒక సంపన్న దేశం మూడవ ప్రపంచ దేశానికి ఇచ్చే రుణం తన దేశీయ వినిమయాన్ని తగ్గించుకుని త్యాగం చేసి ఇచ్చేది కాదు సరికదా, అందుకోసం తన దేశీయ వినిమయాన్ని మరింత పెంచుతుంది. ఈ రుణాన్నే ఇవ్వకపోతే ఆ సంపన్నదేశం తన దేశీయ వినిమయాన్ని అంతగా పెంచుకోగలిగేది కాదు. దేశీయ వినిమయం పెరగడం అంటే ఆ మేరకు ఆ సంపన్న దేశంలో ఉపాధి కూడా పెరుగుతుంది. ఆ విధంగా మూడవ ప్రపంచ దేశాలకు ఇచ్చే రుణం ఫలితంగా సంపన్న దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను మరింత బలపరుచుకోగలుగుతాయి. అంతే తప్ప త్యాగం చేసి కోల్పోయేది ఏమీ ఉండదు. అన్ని దేశాలూ ఉమ్మడిగా పట్టుపడితే, రుణ బకాయిల చెల్లింపుకు ఇప్పుడు విధిస్తున్న గడువులకు బదులు, ప్రతీ దేశమూ తన ఎగుమతుల ద్వారా లభించే ఆదాయంలో ఒకానొక శాతాన్ని రుణబకాయిల నిమిత్తం చెల్లించేట్టు కొత్త నిబంధనలు ఉండాలని ఒత్తిడి చేయవచ్చు. అలాగే చెల్లించవలసిన మొత్తాన్ని కూడా గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఇది సాధ్యపడాలంటే రుణగ్రహీత దేశాల మధ్య ముందస్తు సంప్రదింపులు జరగాలి. ఆ తర్వాత రుణదాతలతో బేరసారాలు జరగాలి. జి-20లో సభ్య దేశంగా ఉన్న భారతదేశం ఇటువంటి దిశగా చొరవ తీసుకోవాలి. సామ్రాజ్యవాద దేశాలతోపాటు జి-20లో భారతదేశం గాని మరేదైనా మూడవ ప్రపంచదేశం గాని పాల్గొనడం వల్ల ఏమిటి ప్రయోజనం? మొత్తంగా మూడవ ప్రపంచదేశాలు ఎదుర్కొంటున్న ఉమ్మడి, తక్షణ సమస్యలను ఆ జి-20 సమావేశాల వేదిక మీద లేవనెత్తగలిగితేనే ఏదైనా ప్రయోజనం ఉంటుంది. భారతదేశం జి-20 దేశాల సమావేశానికి అధ్యక్ష హోదాలో ఆతిథ్యం ఇవ్వనుంది. మూడవ ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్టమైన సమస్య విదేశీ రుణాల చెల్లింపు సమస్య. ఈ సమస్యను ఆ సమావేశాలలో భారతదేశం తప్పనిసరిగా లేవనెత్తాలి. అప్పుడే ఆ జి-20 సమావేశాలలో పాల్గొన్నందుకు సార్థకత లభిస్తుంది. ఇంతకీ ఈ విదేశీ రుణాల చెల్లింపు సమస్య ఏమిటి ? సంపన్న పెట్టుబడిదారీ దేశాలు తమ దేశీయ వినిమయాన్ని గాని, తమ స్వంత పెట్టుబడులను గాని కుదించుకుని మిగిల్చిన ఆర్థిక వనరులను మూడవ ప్రపంచదేశాలకు రుణంగా ఇస్తున్నాయని చాలామంది అనుకుంటారు. మరి వాస్తవం ఏమిటి? మూడవ ప్రపంచదేశాలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలనుండి (ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్) రుణాలు తీసుకుంటాయి. విదేశీఎగుమతి, దిగుమతుల లావాదేవీలలో వచ్చిన ఆదాయం కన్నా చెల్లించవలసినదే ఎక్కువైనప్పుడు ఆ లోటును భర్తీ చేసుకోడానికి రుణం అవసరం అవుతుంది. ఒకవేళ తీసుకున్న రుణంలో లోటును భర్తీ చేయగా ఇంకా మిగిలిపోతే అప్పుడు ఆ మేరకు విదేశీమారక ద్రవ్యం నిల్వలకు తోడవుతుంది. అప్పుడు దానిమీద చక్రవడ్డీ చెల్లించాల్సివస్తుంది. అందుకే మూడవ ప్రపంచ దేశాలు విదేశీ చెల్లింపుల్లో లోటు ఏ మేరకు ఏర్పడుతుందో ఆ మేరకే విదేశీ రుణం తీసుకుంటాయి. ఈ విదేశీ రుణం ఏర్పాటు చేయడానికి

సంపన్న పశ్చిమ దేశాలు తమ వనరులనుండి కొంత భాగాన్ని త్యాగం చేశాయి గనుక ఆ త్యాగానికి బదులు తీర్చుకోడానికి మూడవ ప్రపంచదేశాలు వడ్డీతో సహా ఆ రుణాలను తప్పకుండా తిరిగి చెల్లించాలి. – ఇది సామ్రాజ్యవాద దేశాలు, వారి తైనాతీలుగా వ్యవహరించే ఆర్థికవేత్తలు ప్రచారంలో పెట్టే వాదన. చాలా ప్రాథమికమైన ఆర్థిక సూత్రాల దృష్ట్యా చూసినా, ఈ వాదన పూర్తిగా తప్పు. అదెలాగో చూద్దాం. ఏదైనా ఒక సరుకు మార్కెట్‌లో సరఫరా అవుతున్న మేరకు దానికి డిమాండ్ లేదనుకుందాం. అప్పుడు ఆ తేడాను మూడు విధాలుగా సర్దవచ్చు. మొదటిది: ఆ సరుకు ధర తగ్గవచ్చు. రెండవది: ఆ సరుకును అంతటినీ మార్కెట్ లోకి విడుదల చేయకుండా కొంతభాగాన్ని నిల్వగా అట్టిపెట్టవచ్చు. మూడవది: దాని ఉత్పత్తిని తగ్గించేయవచ్చు. ఐతే, సాధారణంగా వినిమయ వస్తువుల ధరలను, సేవల ధరలను గుత్తాధిపతులు నిర్ణయిస్తారు. అందువలన వాటి ధరలు మార్కెట్ లో పడిపోవు (ఆ గుత్తాధిపతులు కావాలని తగ్గిస్తే తప్ప). అదే విధంగా సరుకుల నిల్వలను ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంచుకోరు. వాటిని ఏదోవిధంగా తొందరగా వదిలించుకుంటారు. అందుచేత ఒకానొక సరుకుకు మార్కెట్‌లో డిమాండ్ గనుక తగ్గితే, ఆ సరుకు ఉత్పత్తిని తగ్గించడం జరుగుతుంది. అంటే మార్కెట్‌లో ఆ సరుకుకు ఎంత డిమాండ్ ఉండబోతోందో ఆ మేరకే ఆ సరుకు ఉత్పత్తి జరుగుతుంది. అందుకే పెట్టుబడిదారీ విధానాన్ని డిమాండ్-నియంత్రిత వ్యవస్థ అంటాం (సరుకు అవసరాన్ని బట్టి గాక ఆ సరుకును కొనగలిగేవారు ఎందరుంటారో ఆ మేరకే ఉత్పత్తి చేయడం). పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రజల కొనుగోలుశక్తి తగ్గుతూనే వుంటుంది గనుక స్థూల ఉత్పత్తి గాని, అదనపు ఉద్యోగాల కల్పన గాని జరగదు. విదేశీ వ్యాపారంలో మూడవ ప్రపంచ దేశాలకు ఏర్పడే చెల్లింపుల లోటు అంటే అది ఆ విదేశీ వ్యాపారంలో సంపన్న పెట్టుబడిదారీ దేశాల వద్ద ఏర్పడే చెల్లింపుల మిగులు మాత్రమే. మూడవ ప్రపంచదేశాల సరుకులతో పోల్చితే సంపన్న పెట్టుబడిదారీ దేశాలు ఉత్పత్తి చేసే సరుకులకు ప్రపంచం మొత్తం మీద ఉన్న డిమాండ్ ఎక్కువగా ఉండబట్టే వాటివద్ద ఆ చెల్లింపుల మిగులు ఏర్పడుతుంది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల నుండి మూడవ ప్రపంచదేశాలు సరుకులను, సేవలను కొనుగోలు చేస్తాయి. అదే సంపన్న దేశాల వద్ద చెల్లింపుల మిగులురూపంలో కనిపిస్తుంది. ఆ మేరకే ఆ సంపన్నదేశాలు రుణాలను మూడవ ప్రపంచదేశాలకు ఇస్తాయి. అంతే తప్ప తమ దేశీయ వినిమయాన్నో, దేశీయ పెట్టుబడులనో తగ్గించుకుని (త్యాగం చేసి) రుణాలు ఇవ్వవు (క్రెడిట్ కార్డుల సదుపాయం అంతిమంగా బ్యాంకులకే లాభం కాని వినియోగదారుడికి కాదు. మూడవ ప్రపంచదేశాల విదేశీ రుణం కూడా అలాంటిదే). అంతే కాదు. సంపన్న దేశాలు మూడవ ప్రపంచ దేశాలకు ఇచ్చే రుణాలు వాస్తవానికి అవి అదనంగా చేసే పొదుపు మాత్రమే. ఉదాహరణకు ఒకానొక సంపన్న దేశం 100 డాలర్లను

రుణంగా ఇచ్చిందనుకుందాం. అది ఆ దేశం చేసిన పొదుపు. 100 డాలర్లమేరకు పొదుపు చేయగలగాలంటే ఆ దేశం ఎంత వినిమయం అదనంగా చేయాలి? లెక్క కోసం ఆ దేశం వినిమయం-పొదుపు నిష్పత్తి 100:25 గా ఉందనుకుందాం (అంటే 25 డాలర్ల పొదుపు చేయాలంటే 100 డాలర్ల వినిమయం అదనంగా పెంచాలి). ప్రస్తుత ఉదాహరణలో 100 డాలర్ల పొదుపుకు గాను ఆ దేశం 400 డాలర్ల మేరకు దేశీయ వినిమయాన్ని పెంచాలి. అంటే ఒక సంపన్న దేశం మూడవ ప్రపంచదేశానికి ఇచ్చే రుణం తన దేశీయ వినిమయాన్ని తగ్గించుకుని త్యాగం చేసి ఇచ్చేది కాదు సరికదా, అందుకోసం తన దేశీయ వినిమయాన్ని మరింత పెంచుతుంది. ఈ రుణాన్నే ఇవ్వకపోతే ఆ సంపన్నదేశం తన దేశీయ వినిమయాన్ని అంతగా పెంచుకోగలిగేది కాదు. దేశీయ వినిమయం పెరగడం అంటే ఆ మేరకు ఆ సంపన్న దేశంలో ఉపాధి కూడా పెరుగుతుంది. ఆ విధంగా మూడవ ప్రపంచదేశాలకు ఇచ్చే రుణం ఫలితంగా సంపన్న దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను మరింత బలపరుచుకోగలుగుతాయి. అంతే తప్ప త్యాగం చేసి కోల్పోయేది ఏమీ ఉండదు. ఇప్పుడు ఈ సంపన్న దేశాలు మూడవ ప్రపంచ దేశాలకు ఇచ్చిన రుణం మొత్తాన్ని మాఫీ చేశాయి అనుకుందాం. దానివలన ఆ సంపన్న దేశాలు ఏం కోల్పోతాయి? రుణాన్ని మాఫీ చేసేనాటికన్నా ముందు సంపన్న దేశాలు ఉండే పరిస్థితికి, మాఫీ చేశాక ఏర్పడే పరిస్థితికి తేడా ఏముంటుంది? నిజానికి రుణం ఇచ్చిననాటికన్నా వాటిని మాఫీ చేసేనాటికి ఆ సంపన్న దేశాలలో వినిమయం గాని ఉపాధి కాని మెరుగుపడతాయి (వ్యక్తుల విషయంలో కూడా అప్పు తీసుకున్నవాడు వడ్డీ నిమిత్తం చెల్లించేది అసలు కన్నా కూడా ఎక్కువైపోయే సందర్భాలు చాలానే ఉంటాయి. అటువంటి సందర్భాల్లో అసలును మాఫీ చేయమని అడగడం కద్దు.). ఇలా రుణాలను మాఫీ చేయాలనే డిమాండ్ బలంగా మూడవ ప్రపంచ దేశాలవైపు నుండి తలెత్తకుండా ఉండాలనే సంపన్న దేశాల ప్రతినిధులు, వారి తైనాతీలుగా ఉండే ఆర్థికవేత్తలు, బ్రెట్టన్‌వుడ్ సంస్థలు ఈ ''త్యాగం'' సిద్ధాంతాన్ని ముందుకు తెస్తున్నాయి. నిజానికి ఈ తరహా సిద్ధాంతాలనే మార్క్స్ ''వికృత ఆర్థిక సిద్ధాంతాలు'' అని తూర్పారబట్టాడు. అంతేగాక సంపన్న దేశాలవద్ద ఉండే ఆర్థిక వనరులను తమ స్వంత అవసరాలకు వాడుకోకుండా రుణాలుగా ఇస్తున్నట్టు చిత్రించడం ద్వారా వాటివద్ద పరిమితంగానే ఆర్థిక వనరులు ఉన్నాయన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు. ప్రసిద్ధ ఇంగ్లీష్ ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ మహా మాంద్యం కాలంలో ఒక వ్యాఖ్య చేశాడు. అది పైకి చూడడానికి చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. అతనేం అన్నాడో చూడండి: ప్రభుత్వ ప్రాజెక్టుల్లో కార్మికులను పనిలో పెట్టి వాళ్ళని ముందు కొన్ని గోతులు తవ్వమని, ఆ తర్వాత వాటిని పూడ్చివేయమని ఆదేశించి అందుకోసం వాళ్ళకి కూలీగా 100 డాలర్లు చెల్లిస్తే దానివలన సమాజానికి లాభం కలుగుతుంది. అటువంటి పనికిమాలిన

ప్రాజెక్టులకోసం చేసే 100 డాలర్ల ఖర్చు వలన సమాజంలో అదనంగా 300 డాలర్ల మేరకు వినిమయం పెరుగుతుంది. వినిమయం పెరిగిన మేరకు అదనపు ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయి. దాని వలన సమాజంలో మెరుగైన పరిస్థితులు ఏర్పడతాయి. ఇప్పుడు మూడవ ప్రపంచ దేశాలకు ఇచ్చిన రుణాన్ని మాఫీ చేసే విషయంలోనూ ఇదే సామ్యం వర్తిస్తుంది. ఆ విధంగా మాఫీ చేసినా సంపన్న దేశాలు నష్టపోయేదేమీ లేదు. బహుశా ఇదే దృక్పథంతో బ్రాండ్ట్ కమిషన్ సిఫార్సు చేసివుండాలి. సంపన్న దేశాలు తమ జిడిపిలో ఒక శాతం మొత్తాన్ని కడు పేద దేశాల రుణాల మాఫీ నిమిత్తం కేటాయించాలని ఆ కమిషన్ సిఫార్సు చేసింది. ఆ విధంగా మాఫీ చేయడం వలన సంపన్న దేశాలకు నష్టం రాదు సరికదా మాఫీ చేసిన మొత్తానికి మూడు, నాలుగు రెట్లు తమ స్వంత దేశాల్లో వినిమయం, ఉపాధి పెరుగుతాయి. ఇంతదాకా మనం మూడవ ప్రపంచ దేశాలు కేవలం సంపన్న పశ్చిమ దేశాల వద్దనే రుణాలు తీసుకుంటున్నాయి అన్న కోణం నుండి చర్చించాం. కాని కొంత రుణాన్ని అవి చైనా నుండి కూడా పొందుతున్నాయి. సంపన్న దేశాల బ్యాంకుల మధ్యవర్తిత్వంతో అందుకు సంబంధించిన లావాదేవీలు జరుగుతాయి. చైనాతో బాటు కొన్ని చమురు ఉత్పత్తి చేసే దేశాలు కూడా ఈ రుణాలిస్తాయి. ఐతే చైనాకు గాని చమురు ఉత్పత్తి చేసే దేశాలకు గాని పైన చెప్పిన వాదనలు వర్తించవు. దానికి కారణం చైనా గాని, చమురు ఉత్పత్తి దేశాలు గాని డిమాండ్-నియంత్రిత వ్యవస్థలుగా లేవు (వినిమయ సరుకుల ఉత్పత్తి, సేవల ఉత్పత్తి ప్రధానంగా ఉండేది సంపన్న పశ్చిమ దేశాలలో. అక్కడ డిమాండ్-నియంత్రిత వ్యవస్థ ఉంటుంది. కాని చైనాలో, చమురు ఉత్పత్తి దేశాలలో వాటితోబాటు వ్యవసాయం లేదా సహజవనరుల ఉత్పత్తి కూడా ఉంటుంది). అందుచేత మూడవ ప్రపంచ దేశాలు చైనాతో, చమురు ఉత్పత్తి దేశాలతో రుణాల విషయంలో వేరే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. పశ్చిమ దేశాల బ్యాంకుల ద్వారా కాకుండా ఆ దేశాలతో నేరుగా సంప్రదింపుల జరిపి రుణాల విషయంలో మాఫీని గాని రాయితీలను గాని పొందాలి. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థమీద సంపన్న పశ్చిమ దేశాల పెత్తనం బలహీనపడుతోంది గనుక చైనాతో గాని చమురు ఉత్పత్తి దేశాలతో గాని నేరుగా సంప్రదింపులు జరపడానికి అవకాశాలు మెరుగయ్యాయిఇక సంపన్న దేశాలిచ్చిన రుణాల విషయంలో ఆ దేశాలేవో త్యాగాలు చేసేసి రుణాలిస్తున్నాయన్న తప్పుడు అభిప్రాయాన్ని వదిలించుకుని రుణాలను తిరిగి చెల్లించే విధివిధానాలను తమ తమ దేశాల ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేవిధంగా మార్చడానికి ఒత్తిడి చేయాలి.

ఐఎంఎఫ్ ప్రతిపాదించే ''ఉద్ధరణ'' ప్యాకేజీలు నిజానికి రుణాలు తీసుకునే దేశాల ఆర్థిక వ్యవస్థలను, ఆ దేశాల ప్రజల జీవన పరిస్థితులను దారుణంగా దెబ్బ తీస్తున్నాయి. ఐతే ఏ ఒక్క మూడవ ప్రపంచదేశమూ సంపన్న దేశాలకు ఈ విధమైన ప్రతిఘటనను ఇచ్చి తన దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండే విధంగా రుణ బకాయిల చెల్లింపుల షరతులను తిరగరాయగలిగిన పరిస్థితి లేదు. కాని ఉమ్మడిగా అన్నిదేశాలూ కలిసికట్టుగా నిలవగలిగితే కొన్ని రాయితీలనైనా సాధించవచ్చు. ఉదాహరణకు: అన్ని దేశాలూ ఉమ్మడిగా పట్టుపడితే, రుణ బకాయిల చెల్లింపుకు ఇప్పుడు విధిస్తున్న గడువులకు బదులు, ప్రతీ దేశమూ తన ఎగుమతుల ద్వారా లభించే ఆదాయంలో ఒకానొక శాతాన్ని రుణబకాయిల నిమిత్తం చెల్లించేట్టు కొత్త నిబంధనలు ఉండాలని ఒత్తిడి చేయవచ్చు. అలాగే చెల్లించవలసిన మొత్తాన్ని కూడా గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఇది సాధ్యపడాలంటే రుణగ్రహీత దేశాల మధ్య ముందస్తు సంప్రదింపులు జరగాలి. ఆ తర్వాత రుణదాతలతో బేరసారాలు జరగాలి. జి-20లో సభ్య దేశంగా ఉన్న భారతదేశం ఇటువంటి దిశగా చొరవ తీసుకోవాలి.



## అప్పర్ కాఫర్ డామ్" పనులు పూర్తికాకుండా "డయా ఫ్రమ్ వాల్" నిర్మించడం వల్ల "డయా ఫ్రమ్ వాల్" దెబ్బతిన్నది: సీనియర్ పాత్రికేయుడు సుంకు విశ్వేశ్వరరావు




విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జూలై.18 : పోలవరం ప్రాజెక్ట్ పనుల్లో భాగమైన "అప్పర్ కాఫర్ డామ్" పనులు పూర్తికాకుండా "డయా ఫ్రమ్ వాల్" నిర్మించడం వల్ల 2019 అక్టోబర్ నెలలో సంభవించిన వరదల వల్ల "డయా ఫ్రమ్ వాల్" దెబ్బతిన్నదని ఈ అంశానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఏ విధమైన సంబంధం లేదని సీనియర్ పాత్రికేయుడు సుంకు విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవలే నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ (ఎన్.హెచ్. పి. సి.) ఇచ్చిన నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని ఆయన జర్నలిజం విద్యార్థులకు తెలిపారు. 2019 మే నెలలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం అక్టోబర్ నెలలో వరదల తీవ్రత (22లక్షల క్యూసెక్ ల వరద ప్రవాహం) నుఎదుర్కొందని, అంతకు ముందే "అప్పర్ కాఫర్ డామ్" పూర్తయ్యి వుంటే "డయా ఫ్రమ్ వాల్" దెబ్బతినే అవకాశమే లేదన్నారు.ఏ ప్రాజెక్ట్ నిర్మాణం లోనైనా "వర్క్ స్పేస్" ఏర్పాటు చేసుకుని ఒక్క చుక్క నీరు రాకుండా కట్టడి చేసుకుని అక్కడ ఆ ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన సామాగ్రి, పనులు కొనసాగించడం జరుగుతుంటుందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రదేశం లో గోదావరి నది గర్భంలో 300 మీటర్ల లోతువరకు ఇసుక పొరలు విస్తరించి ఉన్నందువల్ల ఈ "వర్క్ స్పేస్" ఏర్పాటుకోసం నది ప్రవాహం పై భాగంలో "అప్పర్ కాఫర్ డామ్", దిగువ భాగంలో "లోయర్ కాఫర్ డామ్" నిర్మించి 420 ఎకరాల మేర గోదావరి నది లో "వర్క్ స్పేస్" ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. నది ప్రవాహంలో వున్న నీటిని మళ్లించేందుకు ఒక కిలోమీటర్ వెడల్పు, 6 కిలో మీటర్ల పొడవు కలిగిన కాలువను త్రవ్వి దీనికి అనుబంధంగా స్పిల్ వే నిర్మించడం జరిగిందని చెప్పారు. అయితే, నీటిని మళ్లించినా, "అప్పర్ కాఫర్ డామ్" పూర్తి చేయక పోవడం వల్ల, ఆనాటి వరద ప్రవాహం వల్ల "డయా ఫ్రమ్ వాల్" దెబ్బ తిన్నదని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతులమీదుగా రూ. 6.60 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి పత్రాల అందజేత



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : పేదలకు, అభాగ్యులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో కొత్తగా ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 6.60 లక్షల విలువైన చెక్కులను ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో మంగళవారం ఆయన పంపిణీ చేశారు. వీరిలో వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న అజిత్ సింగ్ నగర్ కు చెందిన పకీరు కీర్తి(15)కి రూ. 3 లక్షల ఎల్ఓసి పత్రం మంజూరైనట్లు మల్లాది విష్ణు తెలిపారు. అలాగే హృద్రోగంతో బాధపడుతున్న జి.రాజేశ్వరి(75)కి రూ. లక్షా 40 వేలు., మద్రాసులో రోడ్డు ప్రమాదానికి గురైన కాళిశెట్టి భార్గవ్ నాయుడికి చికిత్స నిమిత్తం రూ.2.20 లక్షలు విడుదలైనట్లు వెల్లడించారు. చంద్రబాబు పాలనలో వైద్య ఆరోగ్యశాఖ వెంటిలేటర్ పై ఉండేదని మల్లాది విష్ణు అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత శాఖకు జీవం పోశారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీలో కేవలం 1,059 ప్రొసీజర్లు మాత్రమే ఉండేవని.. ఈ ప్రభుత్వంలో ఏకంగా 3,118 ప్రొసీజర్లకు పథకం వర్తింపచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యం చేయించుకోవచ్చన్నారు. కనుక ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కుటుంబాలు ఆపద వస్తే అధైర్యపడొద్దని సూచించారు. గొప్ప మానవతావాది సీఎంగా లభించడం పేదల అదృష్టమని.. వైద్య ఆరోగ్య రంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తున్న సంస్కరణలు దేశానికే ఆదర్శమని కొనియాడారు. సమస్యను తమ దృష్టికి తీసుకెళ్లిన వెనువెంటనే స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే మల్లాది విష్ణుకి లబ్ధిదారుని కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సోలంకి రాజు జైన్ ఆధ్వర్యంలో తోపుడు బళ్లు, ట్రైసైకిల్ పంపిణీ



విజయవాడ,ప్రజా పాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు సోలంకి రాజు జైన్ ఆధ్వర్యంలో, పశ్చిమ నియోజకవర్గంలోని ముగ్గురు చిరువ్యాపారులకు మూడు తోపుడుబళ్లను, నందిగామ నియోజకవర్గంలో వికలాంగునికి మూడు చక్రాల సైకిలును అందజేశారు. కేశినేని భవన్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) ఈ తోపుడుబళ్లు, ట్రైసైకిల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నె ప్రసాద్ (అన్న), లింగమనేని శివరాం ప్రసాద్, బొమ్మసాని సుబ్బారావు, అమనుల్లా ఖాన్, ఎమ్మెస్ బేగ్, సారిపల్లి రాధాకృష్ణ, మరుపిళ్ల తిరుమలేష్, వీర్లపాడు మధు, నందిగామ ప్రభు, రేపాల మోహన్ రావు, ఎర్రరామారావు, పిళ్లా సుదర్శన్, మాధవ్, కుప్పుల గంగాధర్, దూది బ్రహ్మయాదవ్, తాజుద్దీన్, సుభాని, నాగు, నాగబాబు, సంభాని ఝూన్సీ, వహీద్, రాము, లక్ష్మీనారాయణ, పరిశపోగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష క్యాంపు



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన "జగనన్న సురక్షా ప్రోగ్రాం" నకు సంబంధించి నందిగామ పురపాలకసంఘ పరిధిలోని 7 వ సచివాలయము నందు ది.18-07-2023 నందు మునిసిపల్ కమిషనర్ జయరాం గారి ఆద్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు ఏర్పాటు చేయుట జరిగినది. ముఖ్య అతిధిగా విచ్చేసిన గౌరవ శాసనమండలి సభ్యులు డాఎమొండితోక అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ "జగన్న సురక్షా" ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజల సమస్యలు, ఫిర్యాదులు స్థానికంగానే సత్వరంగా పరిష్కరించేందుకే గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. ప్రభుత్వం పేద ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందజేయాలని, పురపాలకసంఘము పరిధిలో ఇంకా ఎవరైనా అర్హులైన వారు మిగిలి ఉంటే పథకాలు అందజేయాలనే లక్ష్యంతోనే సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటి వద్దకే వచ్చి ప్రజల నుండి అర్జీలు తీసుకొని, వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఎటువంటి రుసుము లేకుండా జారీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. సదరు సచివాలయ పరిధిలోని ప్రజలు నమోదు చేసిన 1337 సర్వీసులకు గాను 1282 సర్టిఫికెట్స్ లబ్దిదారులకు శాసన మండలి సభ్యులు వారి చేతులుమీదుగా పంపిణి చేయుట జరిగినది. ఆదాయ, జనన, మరణ, వివాహ సహా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఈ కార్యక్రమం ద్వారా జారీ చేయటం జరుగుతుంది అని తెలిపారు. సదరు జగనన్న సురక్షా క్యాంపు నందు యార్డు చైర్మన్ మస్తాన్ గారు మరియు కౌన్సిలర్లు గద్దె శేషుకుమారి గారు, పాకాలపాటి కిరణ్ గారు, మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ %జీ%.ఫణి శ్రీనివాస్ గారు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ గారు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



గుర్రంపోడు: ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంచికంటి కేక్ కట్ చేసి మంత్రి జగదీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ శాఖా మాత్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతూ భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి,ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు,ఉపాధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సిరాజ్,మండల బీఆర్ఎస్ నాయకులు కుర్మాల్ రెడ్డి,మేకల వెంకట్ రెడ్డి,మేడి వెంకన్న,మేడి లింగయ్య,షేక్ మునీర్,సయ్యద్ బాబా,రేపాక పుల్లయ్య,రేపాక లక్ష్మయ్య, మురళాచారి,రొండి మల్లయ్య, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## దళిత చైతన్య వేదికగా కాకుండా అధికార పార్టీకి కొమ్ముకాసే వేదిక అని పేరు పెట్టుకో ఇంకా బాగుంటుంది



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య కార్యాలయం నందు మంగళవారం నాడు మాజీ శాసనసభ్యులు తెదేపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వంగలపూడి అనిత పై సూర్య దినపత్రిక ఎడిటర్ కన్నెకంటి సజ్జన్ రావు రాసినటువంటి అసత్య, నీచ కథనాలను మరియు సజ్జన రావు వైఖరిని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నేతలు మాట్లాడుతూ...నిజంగా దళిత చైతన్య వేదిక అనే భావన నీకుంటే ఈ నాలుగేళ్ల కాలంలో ఎస్సీలకు 27 స్కీములు రద్దయ్యాయి, రాష్ట్రంలో మన దళితులపై దాడులు జరిగాయి.మన దళితులు ఎదుర్కొంటున్న అన్యాయాలు,అక్రమాల పక్షాన ఏనాడైనా నిలబడ్డావా ఏ ఒక్క కథనమైనా రాశావా?దళిత చైతన్య వేదిక అంటూ నిన్న జరిగిన సంఘటన మరియు అనిత గారిపై పోస్టులు పెట్టించింది నువ్వు,నీ అనుచరగణమే.ప్రతిరోజు నీ పోస్టులను వారే పెడతారు..వైసీపీలో నీ వర్గం మొత్తం పోస్ట్ చేశారు. నీకు సంబంధం లేకుంటే నీ తరఫున నీ సహచరులు,అనుచరులు పోస్టులను ఎందుకు డిలీట్ చేశారో బహిరంగంగా సమాధానం చెప్పాలి. ఇది చాలదా ఇంతకంటే పెద్ద నిదర్శనం ఏమైనా కావాలా?నిన్న మహిళ నేతలు వస్తున్నారని తెలిసి ఇంటిలో లేకుండా నువ్వు ఎందుకు పారిపోయావు.నిన్న నువ్వు ఇచ్చిన ఫిర్యాదుకి ఇక్కడ జరిగిన దానికి సంబంధం ఏముంది.దానిమీద చర్యలు తీసుకొని వారం రోజులలో పూర్తిస్థాయిలో దానిపై పూర్తి వివరణ ఇవ్వకపోతే దానిని నువ్వు చేసినట్లుగానే భావిస్తాము.వ్యవస్థలన్నీ అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నాయి. ఈ వ్యవహారంలో నీ ప్రమేయం లేకపోతే ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ఈ వ్యవహారం మొత్తం ఎవరు రాశారో తెలియజేయాలి.లేని పక్షంలో ఈ తతంగమంతా నీవు చేసినట్లేనని నీకు నువ్వు నిరూపించుకున్నట్లు.దళిత చైతన్య వేదిక అంటూ నువ్వు చేసింది ఏమిటి? పత్రికల ద్వారా అధికార పార్టీ వాళ్లను ఆడపిల్లలను వేధించడం తప్పా.ఎక్కడెక్కడి కొండలు,గుట్టలు మాయమైపోయాయి.చెట్లు చామలు ప్రతి దానిలో అవినీతి జరుగుతుంది.మంచినీళ్లు కూడా సరిగా అందించలేని పరిస్థితి. ఇంత జరుగుతూ ఉంటే ఏనాడైనా ఈ అవినీతిపై,ప్రజా సమస్యలపై ఒక్క కథనమైన నువ్వు రాయగలిగావా?ప్రజా సమస్యలను తీర్చుటకై ఒక్క కథనమైన నువ్వు రాశావా ఏ రోజైనాదళిత చైతన్య వేదిక అని పెట్టి నీ ఆస్తులు వ్యాపారాలు పెంపొందించుకోవడం తప్ప దళిత వర్గాలకు న్యాయం జరిగేలా ఏ ఒక్క కథనమైన రాయగలిగావా.దళిత చైతన్య వేదిక అంటూ నువ్వు దందాలు చేసి కూడబెట్టుకున్న ఆస్తులు వాటి విషయాలు అన్ని బయట పెట్టాలి.దళిత చైతన్య వేదిక అంటూ దళితులపై జరుగుతున్న అన్యాయాలను,అక్రమాలను ఏనాడైనా కథనాల రూపంలో నువ్వ రాశావాఒక్క కథనమైన రాశావా కేవలం దళిత చైతన్య వేదిక అంటూ నీ ఆస్తులను పెంపొందించుకున్నావు నీ అక్రమాలకు,అన్యాయాలకు అడ్డాగా మార్చుకున్నావు.ఈ ఐదేళ్ల కాలంలో కార్లు కొనుక్కున్నావు అధికార పార్టీని అడ్డం పెట్టుకొని దాష్టికాలు చేశావు.ఏ ఒక్కదానిపైనైనా ఒక్కటంటే ఒక్క కథనమైన నువ్వు రాశావా? దళిత చైతన్య వేదిక గా పోరాటాలను చేసావాఅసలు నీ దళిత చైతన్య వేదికకు అర్థమే లేదు.ఆ పేరు పెట్టుకున్నందుకు దానికి సార్థకతే లేదు.దళితులకు న్యాయం చేయలేని దళిత చైతన్య వేదికను మేము పూర్తిగా ఖండిస్తున్నాము, వ్యతిరేకిస్తున్నాము.

## బన్నీకి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



కనిగిరి జూలై 18 ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా వైకాపా సీనియర్ నాయకులు మాజీ మంత్రి వర్యులు ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి ఆశీస్సులతో ప్రకాశం జిల్లా సహకార కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ గా కనిగిరి వైకాపా నాయకులు మాజీ జడ్పిటిసి వై ఎం ప్రసాద్ రెడ్డి ( బన్నీ)నీ ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. నాకు కనిగిరి నియోజకవర్గం రాజకీయాలలో అత్యంత ఆప్తుడు, నా శ్రేయోభిలాషి అయినటువంటి బన్నీకి బ్యాంకు చైర్మన్ పదవి వరించడం ఎంతో ఆనందదాయక పరిణామమని భవిష్యత్తులో బన్నీ ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని దారపనేని తెలిపారు.

## వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజు జైన్ ఆధ్వర్యంలో ఎంపీ కేశినేనిసమక్షంలో తోపుడుబళ్లను పంపిణీ..



. ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజు జైన్ ఆధ్వర్యంలో కేశినేని భవన్లో చిరు వ్యాపారలు చేసుకునే నిమిత్తం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో మూడు తోపుడుబళ్లను, అలాగే నందిగామ నియోజకవర్గంలో వికలాంగునికి మూడు చక్రాల సైకిల్ ను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని. అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గన్నె ప్రసాద్ అన్న, లింగమనేని శివరాం ప్రసాద్. బొమ్మసాని సుబ్బారావు అమనుల్లా ఖాన్ . ఎమ్మెస్ బేగ్ సారీ పల్లి రాధాకృష్ణ , మరుపిల్ల తిరుమలేష్ వీర్లపాడు మధు, నందిగామ ప్రభు రేపాల మోహన్ రావు. ఎర్రరామారావు పి ల్లా సుదర్శన్ మాధవ్ కుప్పుల గంగాధర్, దూది బ్రహ్మ యాదవ్, తాజుద్దీన్, సుభాని, నాగు , నాగబాబు, సంభాని ఝాన్సీ, వహీద్ , రాము. లక్ష్మీనారాయణ.పొనుగుపాటి వెంకటసుబ్బయ్య. పరిశపోగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నిధుల నుండి కేశినేని సాయం



విజయవాడ: ప్రజాపాలన ప్రతినిధి: కొండపల్లి మున్సిపాలిటీ లోని ప్రజల త్రాగు నీటి అవసరాలు తీర్చడం కోసం తన ఎంపి నిధుల నుండి మంజూరు చేసిన 2 ట్రాక్టర్ ఇంజన్లు , 5 వాటర్ ట్యాంకర్లు మరియు చిలుకూరు గ్రామ పంచాయితీ కోసం ఒక వాటర్ ట్యాంకర్ ను పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేనిభవన్ వద్ద కొండపల్లి మున్సిపల్ అధికారులకు అందచేసిన ఎంపి శ్రీ కేశినేని శ్రీనివాన్(నాని)ఈ కార్యక్రమంలోఎంపి కేశినేని నాని మాట్లాడుతూవిజయవాడ పార్లమెంటు పరిధిలో మంచి నీటి కొరత లేకుండా నా వంతుగా చర్యలు చేపట్టా నీటి ఎద్దడి నివారించేందుకు 13కోట్ల వ్యయంతో బృహత్తర కార్యక్రమం ప్రారంభించా. ఎంపి నిధుల ద్వారా వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, గ్రామాలకు వాటర్ ట్యాంకర్లు అంద చేస్తున్నాం.ఇప్పటికే అనేక గ్రామాలకు వాటర్ ట్యాంకర్లు పంపించాం.మరో 250ట్యాంకర్లు సిద్దం చేస్తున్నాం.ప్రతి వారం వీటిని పంపిణీ చేసేలా కార్యక్రమాలు చేపడతాంభారతదేశంలోనే ఈ విధంగా ఎవరూ చేయలేదునేడు కొండపల్లి మున్సిపాలిటీ కి యాభై లక్షల బడ్జెట్ తో ఆరు వాటర్ ట్యాంకర్లు, రెండు ట్రాక్టర్ ఇంజన్లు అధికారులకు అప్పగించాం.స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ కోరిక మేరకు ఈరోజు ట్యాంకర్లు ఇచ్చాంఇదే విధంగా అన్ని గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా ట్యాంకర్లు సరఫరా చేస్తాం.అందరి దాహార్తిని తీర్చాలనే యన్టీఆర్ లక్ష్యం, చంద్రబాబు స్ఫూర్తి తో ముందుకు సాగుతున్నా కార్యక్రమంలో పాల్గొన్న కొండపల్లి మునిసిపల్ కమిషనర్ , బొమ్మసాని సుబ్బారావు, గన్నే వెంకటనారాయణ ప్రసాద్(అన్న) మల్లెల శ్రీనివాస్ బాబు, కాజా రాజ్ కుమార్, ఛైర్మన్ శ్రీ చిట్టిబాబు, కౌన్సిలర్లు అమ్మాజీ, భూలక్ష్మి ,అరుణ కుమారి, కరిమికొండ బాలాజీ రావు, చల్లా వెంకట్రావు, అందే చిట్టిబాబు, హైదర్, దాసు, కోటేశ్వరరావు, హేమంత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అర్హులైన అందరికి పదోన్నతులు కల్పించిన ఐపియం డైరెక్టర్ కు కృతజ్ఞతలు: వినుకొండ రాజారావు



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: : అన్ని అర్హతలు ఉండి పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న వారందరికీ పదోన్నతులు కల్పించి ఐ.పి.యం చరిత్ర లో సువర్ణ అధ్యాయానికి శ్రీకారం చుట్టిన డైరెక్టర్ నూతలపాటి పూర్ణచంద్రరావు గారి చొరవ అమోఘం అని, ఐపియం డిపార్ట్ మెంట్ లో ముందెన్నడూ లేని విధంగా అర్హులైన వారందరికీ పదోన్నతులు కల్పించిన డైరెక్టర్ గారికి ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు నేడు గుంటూరులోని ఆయన కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. పదోన్నతులు పొందిన ఆరు మంది ఉద్యోగులలో నలుగురు ఎస్సీ కులానికి చెందినవారు, ఒకరు ఎస్టీ కులానికి చెందిన వారు, మరొకరు బీసీ కులానికి చెందినవారు, అయితే గతంలో ఉన్న అధికారులు రకరకాల కారణాల తో చులకన భావం తో ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఈ క్యాటగిరి ఉద్యోగులకు ఏ డైరెక్టర్ కూడా ఈ దళిత, బడుగు బలహీన వర్గాల వారికి పదోన్నతులు కల్పించలేదని, పూర్ణచంద్ర రావు గారు డైరెక్టర్ గా వచ్చిన తరువాత ఏకంగా అర్హులైన వారందరికీ పదోన్నతులు కల్పించి ఈ వర్గాల వారి ఉన్నతికి ప్రత్యక్షంగా తోడ్పాటునందించారని,అందుకు నూతలపాటి పూర్ణచంద్రరావు గారికి హృదయపూర్వక అభినందన తెలియజేస్తున్నామని, అలాగే శాంపుల్ టేకర్స్ గా విధులు నిర్వహిస్తున్న వారికి ఉద్యోగ భద్రతకు చొరవ చూపమని ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు విజ్ఞప్తి చేశారు.

# వచ్చే ఎన్నికలలో లబ్ధి పొందేందుకు బిజెపికు అమ్ముల పొదిలో మరో అస్త్రమే ఉమ్మడి పౌరస్మృతి



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: గత తొమ్మిది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ నేతృత్వం లోని ప్రభుత్వం మరల తిరిగి అధికారం చేజిక్కించుకు నేందుకు చేస్తున్న ప్రయత్నాలలో పన్నుతున్న అనేక రాజకీయ వ్యూహాలలో ఒకటి (యు సి సి)ఉమ్మడి పౌరస్మృతి ఒకటని ముస్లిం జేఏసీ అధ్యక్షులు మొహమ్మద్ కలీమ్అన్నారు. నరేంద్ర మోడీ2 ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆర్టికల్ 370, రామ మందిరం నిర్మాణం తనకు 2024 ఎన్నికల్లో గట్టెక్కిస్తాయని అతి ఉత్సాహం చూపించిన మరల అధికారం వచ్చే సూచనలు లేకపోవడంతో అమ్ముల పొదిలో మరో అస్త్రంగా యు సి సి తో ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధపడుతుందని పేర్కొన్నారు. గతంలో హిందూ, ముస్లిం వివాదాస్పద అంశంగా ఉన్న బాబ్రీ మసీదు రామ జన్మభూమి అంశం న్యాయస్థానం తీర్పుతో ముస్లింలు ఆ అంశం మర్చిపోగా, రాజ్యసభ సీటుకు లొంగి ఇచ్చిన తీర్పుగా ఆరోపణలు చేయబడుతున్న తీర్పు కనుగుణంగా రామ మందిరం నిర్మించడంపై ఆ మందిరంలో రాములువారు కొలువై ఉంటారా! అని పలువురు అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు. మరో అంశమైనా ఆర్టికల్ 370 రద్దువల్ల దేశంలోని సామాన్య ప్రజలకు ఒరిగిన ప్రయోజనం ఏమి లేదు. తమ ఇంటికి ఆనుకొని తమకు ఉపయోగకరమైన ఒక సెంటు భూమి అమ్మకానికి వస్తే కొనలేని స్థితిలో ఉన్నాము ఇక కాశ్మీర్ కెళ్ళి భూములు ఏమి కొంటామని పెదవి విరుస్తూ, ఇది కేవలం కార్పొరేట్ సంస్థల లబ్ధి కోసం చేసిన కార్యమే అని అభిప్రాయపడుతూ, 370 రద్దు వల్ల కాశ్మీర్ కు చెందిన పిల్లలను కాశ్మీర్ ఇతరులు కూడ వివాహాలు చేసుకోవచ్చని ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చిన అంధ భక్తులు ఎన్ని వివాహాలు జరిపారని ఎదురు ప్రశ్నిస్తూ, కాశ్మీర్ లోని హిందూ,ముస్లింలు ఆ రాష్ట్ర స్వయం ప్రతిపత్తి కోల్పోవడం మినహా దేశవ్యాప్త ముస్లింలకు జరిగిన నష్టము లేదు హిందువులకు జరిగిన ప్రయోజనం లేదు అని ప్రజలు అంటున్నారని చెప్పారు పైరెండు అంశాల వలన రాజకీయంగా ప్రయోజనం చేకూరకపోవడంతో యు సి సి అనే అస్త్రాన్ని ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. ఆర్టికల్ 370 మరియు రామ జన్మభూమి అంశములు వివాదాస్పదంగా ఉన్న సమయంలో మరియు వివాదం సమసిపోయిన తర్వాత కూడ ఎటువంటి అరమరికలు లేకుండ భిన్నత్వంలో ఏకత్వం గా దేశ ప్రజలు మెలుగుతూ జీవనం సాగిస్తున్న తరుణంలో ఇది చూసి సహించలేని శక్తులు మరల మరో వివాదాస్పద అంశాన్ని తెరమీదకు తెచ్చారు. కావున దేశ ప్రజలందరూ ఆవేశంతో కాకుండ ఆలోచన పరంగా కుల,మతాలకు అతీతంగా ఐక్యంగా ఇటువంటి శక్తులను ఎదుర్కొనేందుకు కృషి చేయాలి. దేశవ్యాప్తంగా శాంతి, భద్రతలకు విఘాతం కలగకుండ, సామరస్య పూర్వకంగా చర్చలు జరిపే వాతావరణాన్ని ఏర్పరచాలి. లా కమిషన్ ఇచ్చిన గడువు లోపు సూచనలు పంపి, కేంద్ర ప్రభుత్వం మంత్రులతో ఏర్పరిచిన కమిటీ డ్రాఫ్ట్ రూపొందించిన తర్వాత వాటిలో అభ్యంతరమైన అంశాలు ఉంటే వాటిని అధికార, ప్రతిపక్ష పార్టీల దృష్టికి తీసుకెళ్లి సదరు డ్రాఫ్ట్ పార్లమెంట్ సెలెక్ట్ కమిటీ కు పంపినప్పుడు అభ్యంతరాలు తెలపమని కోరటం, అలానే ఉభయ సభల్లో అభ్యంతరమైన అంశాలను నిలదీసేందుకు ప్రతిపక్ష పార్టీలను కోరటం లాంటి కార్యక్రమంతో ఆలోచన పరంగా మెలుగుదాం. అలాకాకుండ ఆవేశంగా రోడ్ల మీదకు వస్తే ముస్లిం వ్యతిరేక శక్తుల వలలో మీరు చిక్కుకున్నట్టే ఆవేశంతో కాదు ఆలోచనతో ముందుకు కదలండి. కలిసి వచ్చే అన్ని వర్గాలను కలుపుకొని ఆలోచన చేసి చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు

## చిరు వ్యాపారులకు మూడు చక్రాల సైకిల్ అందజేత



ప్రజాపాలన ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా :వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజు జైన్ ఆధ్వర్యంలో కేశినేని భవన్ లో చిరు వ్యాపారలు చేసుకునే నిమిత్తం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో మూడు తోపుడుబళ్లను, అలాగే నందిగామ నియోజకవర్గంలో వికలాంగునికి మూడు చక్రాల సైకిల్ ను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గన్నె ప్రసాద్ అన్న లింగమనేని శివరాం ప్రసాద్ బొమ్మసాని సుబ్బారావు అమనుల్లా ఖాన్ ఎమ్మెస్ బేగ్ సారీ పల్లి రాధాకృష్ణ , మరుపిల్ల తిరుమలేష్ వీర్లపాడు మధుగారు, నందిగామ ప్రభు రేపాల మోహన్ రావు ఎర్రరామారావు పిల్లా సుదర్శన్ మాధవ్ కుప్పుల గంగాధర్ , దూది బ్రహ్మ యాదవ్ , తాజుద్దీన్ , సుభాని నాగు నాగబాబు సంభాని ఝాన్సీ వహీద్ గారు, రాము లక్ష్మీనారాయణ దళిత రత్న పరిశపోగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన సంక్షేమానికి జగనన్న సురక్ష..



నందిగామప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలు, సేవలు ఇంటి ముంగిటకే అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరంగా మారిందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు.జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామ సచివాలయం నందు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ సామినేని ఉదయభాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అధికారులు జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను ఉచితంగా అందిస్తున్నారని అన్నారు.నేడు మన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ అందాలనే సదుద్దేశంతో ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు.గత చంద్రబాబు పాలనలో పథకాలు ఎలా ఎగ్గొట్టాలో అని చూసేవారని అన్నారు. తక్కెళ్ళపాడు గ్రామం నందు ఈ నాలుగేళ్లలో 13 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగిందని 23 లక్షల రూపాయలతో గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా 28 మంది రైతన్నలకు జలకల ద్వారా ఉచితంగా బోర్లు వేయించడం జరిగిందని తెలిపారు.ఇంత మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్,వత్సవాయి జడ్పిటిసి యేసుపోగు దేవమని,మండల పార్టీ మండవ శ్రీనివాస్ గౌడ్,మండల సచివాలయాలు కన్వీనర్ దొంగల జానకి రామయ్య,మండల యూత్ అధ్యక్షులు బజారు సాయి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల ఏసోబు, రామచంద్రనిపేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షులు ఆదిమల్ల ముత్యాలు,గ్రామ నాయకులు భైరబోయిన బాబు,బజార్ రవికుమార్,తమ్మవరపు వీరబాబు,పిన్నెల్లి కొండలు,తిక్కల నాగేశ్వరరావు,మండల సమైక్య అధ్యక్షురాలు ధారావతు శ్యామల,సచివాల కన్వీనర్లు గృహసారదలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్‌ను నష్ట పోయిన రైతులతో పాటు కలిసిన తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమ



ఎన్టీఆర్ జిల్లా :ప్రజాపాలన ప్రతినిధి: గొల్లపూడి నుంచి పెద్ద అవుటుపల్లి జాతీయ రహదారి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని PD, ROలకు రైతులతో కలిసి వినతి పత్రాలు అందజేసిన దేవినేని ఉమాకాజా గొల్లపూడి పెద అవుటపల్లి ఆరు లైన్ల జాతీయ రహదారి పై ప్యాకేజి నెంబర్ మూడు లో ఇచ్చిన భూముల రైతులకి వారి పొలాలోకి వెళ్ళటానికి సర్వీసు రోడ్డు నిర్మించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారునష్టపరిహారం విషయంలో కూడా తీవ్ర అన్యాయం జరుగుతున్నదిరాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ అధికారులకి, జాతీయ రహదారి అధికారులకి సమన్వయ లోపంతోనే భూములు ఇచ్చిన రైతులకి తీవ్ర అన్యాయం జరుగుతున్నదిజాతీయ రహదారి కి ఇరువైపులా గోడ నిర్మాణం చేసి పొలాలు, ఇళ్ళ ఫ్లాట్లకు వెళ్ళటానికి సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయటం లేదు.

# టీటీడీ చైర్మన్ కోసం పోటీ...

తిరుమల, జూలై18, :ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రం అయిన తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నూతన చైర్మన్ గా కొత్త పేరు ప్రచారంలోకి వస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అయింది. రెండేళ్ళ పాటు టీటీడీ బోర్డు పదవీకాలం ఉంది. రెండుసార్లుగా నాలుగెళ్ళ పాటు జగన్ తన బాబాయ్ వైవీ సుబ్బారెడ్డికి ఈ కీలక పదవిని అప్పగించారు.ఆయన రాజ్యసభ ఎంపీ కోరుకున్నారు అని ప్రచారంలో ఉన్నా జగన్ మాత్రం టీటీడీ వంటి ప్రతిష్ఠాత్మకమైన బోర్డుకి ఛైర్మన్?గా రెండు సార్లు నియమితులయ్యారు. మరోవైపు ఆయనకు ఉత్తరాంధ్రా వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ గా కూడా బాధ్యతలు అప్పగించారు. దీంతో ఎన్నికల వేళ ఆయన పూర్తి స్థాయిలో పార్టీ మీద ఫోకస్ చేయాల్సి ఉంటుంది కాబట్టి ఆయనకు ఈసారి రెన్యూవల్ లేదు అని అంటున్నారు. అయినా గరిష్ఠంగా రెండు సార్లు ఆయనకు ఇచ్చినందువల్ల మరొకరికి ఈ పదవిని ఎంపిక చేస్తారు అని ప్రచారం నడుస్తోంది.ఈ ఏడాది ఆగస్ట్ 12 తో వైవీ సుబ్బారెడ్డి పదవి పూర్తి కానుంది. అందుకే జగన్ కొత్త వారి కోసం చూస్తున్నారని తెలుస్తోంది. ఈ కీలకమైన పదవికి మూడు పేర్లు జగన్ టేబుల్ మీద ఉన్నాయని వైసీపీ సర్కిల్స్ లో చర్చ మొదలైంది. మొదటిది గుంటూరు జిల్లాకు చెందిన బీసీ నేత, ఎమ్మెల్సీ జంగా క్రిష్ణమూర్తి. రెండవది మాజీ మంత్రి, యానాం ఎమ్మెల్యే మల్లాడి కృష్ణ రావు.. మూడవది పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారధి పేరు వినిపిస్తుంది. ఈ ముగ్గురిలో చూస్తే జంగా క్రిష్ణమూర్తికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైసీపీ లో టాక్. పార్థ సారధి తాను ఎమ్మెల్యే గా పోటీ చేస్తా అన్నారు కాబట్టి ఆ పదవి తనకి వద్దని భావిస్తున్నట్లు సమాచారం.అయితే బీసీ సామాజిక వర్గం యాదవ కమ్యూనిటీకి చెందిన జంగా క్రిష్ణమూర్తికి బీసీ నేతలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఎన్నికల వేళ సామాజిక సమీకరణల దృష్ట్యా ఆయనను ఎంపిక చేస్తే బాగుంటుందని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఇప్పటికే రెడ్డి సామాజికవర్గానికి రెండు సార్లు ఛాన్స్ ఇచ్చినందువల్ల రెడ్డిలకు అవకాశం లేదని వైసీపీ పెద్దలు చెబుతున్నారు. దీంతో జంగా క్రిష్ణమూర్తికే ఈ కీలకమైన పదవి దక్కనుందని తాడేపల్లి క్యాంప్‌లో జోరుగా ప్రచారం నడుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం నూతన బోర్డు ఏర్పాటుకు కసరత్తు మొదలైంది. వైసీపీ ఏపీలో అధికారంలోకి వచ్చిన తరువాత వైవీ సుబ్బారెడ్డికి తొలుత టీటీడీ ఛైర్మన్ గా అవకాశం ఇచ్చారు. తొలి టర్మ్ పూర్తయిన తరువాత ఆయన్ను రాజ్యసభకు పంపుతారనే ప్రచారం సాగింది. కానీ, రెండో సారి కూడా ఆయనకే టీటీడీ ఛైర్మన్ గా అవకాశం దక్కింది ఇదే సమయంలో కీలకమైన ఉత్తరాంధ్ర బాధ్యతలను సీఎం అప్పగించారు. వచ్చే నెలతో ప్రస్తుత పాలక వర్గం గడువు ముగియనుంది. దీంతో కొత్త ఛైర్మన్..బోర్డు సభ్యుల ఎంపిక పైన కసరత్తు మొదలైంది. ప్రధానంగా ఇద్దరి పేర్లు రేసులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి..చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే, చెవిరెడ్డి వైసీపీ అధికారంలోకి వచ్చిన సమయం నుంచి టీటీడీ బోర్డు సభ్యుడిగా ఉన్నారు. తుడా ఛైర్మన్ హోదాలో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కొనసాగతున్నారు. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి స్థానంలో ఆయన కుమారుడు పోటీ చేయటం దాదాపు ఖాయమైంది. చెవిరెడ్డికి అన్నమయ్య, తిరుపతి జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారు. దీంతో చెవిరెడ్డికి ఎన్నికల వేళ టీటీడీ ఇవ్వటం అనుమానంగానే కనిపిస్తోంది. ఇదే సమయంలో బీసీ వర్గానికి చెందిన జంగా కృష్ణమూర్తికి అవకాశం దక్కుతుందనే ప్రచారం సాగుతోంది. జంగా వైసీపీ ఏర్పాటు నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతానికి చెందిన బీసీ కు చెందిన నేత. పార్టీలోని బీసీ నేతలతోనూ సత్సంబంధాలు ఉన్నాయి. గతంలో ఎమ్మెల్యేగా, టీటీడీ బోర్డు సభ్యుడిగా పని చేసారు. ఎమ్మెల్సీగా ఉన్నారు. చెవిరెడ్డికి ఇవ్వటానికి సమీకరణాలు కూడా అడ్డుగా ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటి వరకు సుబ్బారెడ్డి ఛైర్మన్ గా కొనసాగటంతో అదే వర్గానికి



వరుసగా మూడో సారి ఇవ్వటం సాధ్యపడదనే అభిప్రాయం ఉంది. అదే సమయంలో ప్రతిష్ఠాత్మక టీటీడీ బోర్డు ఛైర్మన్ గా ఉండటంతో కొత్త విమర్శలకు అవకాశం ఇవ్వకూడదని భావిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో ఉత్తరాంధ్రలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ సుబ్బారెడ్డి పాత్ర కీలకం కానుంది. ఇక, బీసీ నేతకు టీటీడీ ఛైర్మన్ ఇవ్వాలనేది కొంత కాలంగా సీఎం జగన్ అభిప్రాయం. గతంలో టీడీపీ హయాంలో పుట్టా సుధాకర్ యాదవ్ కు టీటీడీ ఛైర్మన్ గా అవకాశం కల్పించారు. ఇప్పుడు వైసీపీలోని బీసీ నేతల్లో కీలకంగా వ్యవహరిస్తున్న జంగా కృష్ణమూర్తి కి టీటీడీ ఛైర్మన్ గా అవకాశం దక్కటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

## టమాటాలతో తులాభారం

కాకినాడ, జూలై18, :కుమార్తె ఉన్న ప్రేమ ఓ తండ్రి టమాటాలతో చూపించారు. కూతురికి టమాటాలతో తులాభారం నిర్వహించారు.పెరిగిన టమాటా ధరలు చిత్రవిచిత్రాలు చేయిస్తున్నాయి. టమాటా లోడ్ తో వెళుతున్న లారీ బోల్తా బడితే పోలీసులు కాపలాకాయడం, టమాటాలు అమ్మి కోటీశ్వరులైన రైతులు, టమాటా రైతు దారుణ హత్య, టమాటాలకు బౌన్సర్ల సెక్యూరిటీ ఇలా చిత్రవిచిత్ర ఘటనలు వెలుగుచూస్తున్నాయి. సోషల్ మీడియాలో టమాటాలపై మీమ్స్ కు కొదవేలేదు. టమాటాలతో కూరవండితే కోటీశ్వరులు అంటూ మీమ్స్ వస్తున్నాయి. తాజాగా అనకాపల్లిలో మరో ఘటన జరిగింది.అనకాపల్లి జిల్లా కేంద్రంలోని నూకాలమ్మ ఆలయంలో టమాటాలతో తులాభారం వేశారు. మళ్ల జగ్గ అప్పారావు, మోహిని దంపతులు తమ కుమార్తె భవిష్య తులాభారం నిర్వహించారు. ముందుగా 51 కేజీల టమాటాలతో తులాభారం వేశారు. ఆ తర్వాత బెల్లం, పంచదారతో కూడా బాలికకు తులాభారం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. టమాటాలు, బెల్లం, పంచదార అమ్మవారికి సమర్పించారు. వీటిని నిత్యాన్నదానంలో ఉపయోగిస్తామని ఆలయ అధికారులు తెలిపారు. మార్కెట్‌లో టమాటాల ధర కిలో రూ.120 పైనే ఉంది. టమాటాలతో తులాభారాన్ని నిర్వహించడంతో భక్తులు ఆసక్తిగా తిలకించారు.దేశంలో టమాటా ధరలు మండిపోతున్నాయి. మధ్యతరగతి ప్రజల్ని ముప్పుతిప్పలు పెడుతున్న టమాటా రైతులకు మాత్రం కాసుల వర్షం కురిపిస్తోంది. టమాటాలను పండించే ఓ రైతు.. నెల రోజుల్లో ఏకంగా కోటీశ్వరుడు అయిపోయాడు. మహారాష్ట్ర పూణె జిల్లాకు చెందిన తుకారామ్? భగోజి గయాకర్? అనే వ్యక్తికి 18 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులోని 12 ఎకరాల్లో అతడు టమాటాలను పండించాడు. భారీ మొత్తంలో నాణ్యమైన టమాటాలను పండించడంతో... మార్కెట్ మంచి ధరపలికాయి. ఫలితంగా వారి ఇంట్లో కాసుల వర్షం కురిసింది. నెల రోజుల వ్యవధిలో 13 వేల టమాటా క్రేట్?(బాక్సు)లను విక్రయించిన తుకారామ్?.. ఏకంగా రూ. 1.5 కోట్లను సంపాదించాడని తెలుస్తోంది. నారాయణ్?గంజ్? మార్కెట్?లో ఒక్క టమాటా క్రేట్?ను ఓ రోజు రూ. 2100కి అమ్మాడు.ఆకాశాన్ని తాకుతున్న టమాటా ధరలతో కొందరు రైతులు భారీ లాభాలను పొందుతుంటే.. ఇంకొందరు మాత్రం భయపడేపరిస్థితి నెలకొంది.



# ఫైనల్ గా "జైలర్" నుంచి కేజీయఫ్ లాంటి పవర్ఫుల్ నెంబర్.!




కోలీవుడ్ సూపర్ స్టార్ తలైవర్ రజినీకాంత్ హీరోగా తమన్నా హీరోయిన్ గా కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "జైలర్". మరి భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రాన్ని అయితే దర్శకుడు భారీ తారాగణంతో కూడా ప్లాన్ చేస్తుండగా అందరిలో మంచి ఆసక్తి కూడా నెలకొంది.ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా నుంచి ఆల్రెడీ వచ్చిన ఫస్ట్ సాంగ్ మంచి చార్ట్ బస్టర్ కాగా అనిరుద్ నుంచి చాలా రోజులు నుంచి ఓ పవర్ ఫుల్ సాంగ్ ని తన లెవెల్లో ఆశిస్తున్నవారికి అయితే లేటెస్ట్ నెంబర్ హుకుమ్ సాంగ్ అయితే మంచి ట్రీట్ ఇస్తుంది అని చెప్పాలి. ఇప్పటికే 5 మిలియన్ వ్యూస్ ని హిట్ చేసిన ఈ సాంగ్..కేజీయఫ్ లోని రవి బస్రూర్ యష్ కి సమకూర్చిన సలామ్ రాకీ భాయ్, సుల్తానా సాంగ్స్ తరహాలో ఈ సాంగ్ కూడా ఉంది. దీనిని అయితే అనిరుద్ మాస్ బీట్స్ తో అదరగొట్టగా నెల్సన్ అయితే తలవైర్ సూపర్బ్ గా ప్రెజెంట్ చేస్తున్నట్టుగా ఈ వీడియో లో కనిపిస్తుంది. రజిని ఫుల్ స్వాగ్ లో ఈ సాంగ్ లో కనిపిస్తున్నారు. దీనితో రజినీ ఫ్యాన్స్ కి అయితే మంచి ట్రీట్ ని ఈ సాంగ్ ఇస్తుంది అని చెప్పాలి.

# ప్రకాష్ - రాజమౌళి కాంబోలో 'విజయ సింహ'....!



ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత రాజమౌళి తదుపరి సినిమా మహేష్ బాబు తో కదా.. ఈ ప్రకాష్ ఎవరు అనుకుంటున్నారా..? అసలు విషయం ఏంటి అంటే రాజమౌళి దర్శకత్వం లో ప్రకాష్ కోవెలమూడి హీరో గా చాలా సంవత్సరాల క్రితం 'విజయ సింహా' అనే సినిమా రావాల్సి ఉంది. దాదాపు ఆరు నెలల పాటు చర్చలు.. ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరిగింది. కానీ కొన్ని కారణాల వల్ల సినిమా కనీసం సెట్స్ పైకి వెళ్లకుండా ఆగిపోయింది.దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు శిష్యుడిగా సుదీర్ఘ కాలం చేసిన రాజమౌళి 'స్టూడెంట్ నెం.1' సినిమా తో సినీ దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో రాజమౌళి తదుపరి సినిమా ను తన కొడుకు ప్రకాష్ కోవెలమూడి తో చేయాలని రాఘవేంద్ర రావు భావించాడు.ప్రకాష్ కోసం కథ ను రెడీ చేయాలని రాజమౌళి తో రాఘవేంద్ర రావు అడగడం.. అందుకు ఏర్పాట్లు కూడా మొదలు అయ్యాయట. కథ ఎంపిక అయ్యింది.. స్క్రిప్ట్ వర్క్ కూడా మొదలు పెట్టారు. టైటిల్ గా విజయ సింహ ని ఖరారు చేయడం జరిగింది. షూటింగ్ ప్రారంభం కాబోతుంది అనుకున్న సమయం లో అనూహ్యంగా సినిమా ను క్యాన్సల్ చేసుకున్నారు.మొత్తానికి రాజమౌళి.. ప్రకాష్ కోవెలమూడి కాంబోలో విజయ సింహా సినిమా ప్రారంభం కాకుండానే ఆగిపోయింది. ప్రకాష్ సినీ ఎంట్రీ రాజమౌళి దర్శకత్వంలో ఉండి ఉంటే కచ్చితంగా మరోలా ఉండేది. కానీ రాజమౌళి తో కాకుండా జాన్ మహేంద్రన్ దర్శకత్వంలో 'నీతో' అనే సినిమా తో ప్రకాష్ హీరో గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు.ప్రకాష్ సినిమా క్యాన్సిల్ అవ్వడంతో రాజమౌళి మళ్లీ ఎన్టీఆర్ తో సింహాద్రి సినిమా ను రూపొందించాడు. సింహాద్రి సినిమా ఏ రేంజ్ విజయాన్ని సొంతం చేసుకుందో తెల్సిందే. విజయ సింహా క్యాన్సల్ అవ్వడం వల్లే సింహాద్రి సినిమా వచ్చింది. రాజమౌళి సినిమా ను మిస్ చేసుకోవడం వల్లే ప్రకాష్ కోవెలమూడి హీరోగా సక్సెస్ అవ్వలేక పోయాడు.హీరోగా సక్సెస్ అవ్వలేక పోయిన ప్రకాష్ దర్శకుడిగా కూడా పలు ప్రయత్నాలు చేసి నిరాశ పరిచాడు. హీరోగా... దర్శకుడిగా కూడా ప్రకాష్ సక్సెస్ లను అందుకోలేక పోయాడు. ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నాడు. రాజమౌళి మాత్రం ఇండియాస్ నెం.1 డైరెక్ట్ గా వరుస సినిమా లతో దూసుకుపోతున్న విషయం తెల్సిందే.

# మంచి హీరోలు మోసపోతే.. హిట్టే!





ఇండస్ట్రీలో ఒక్కోసారి ఒక్కో ట్రెండ్ కనిపిస్తుంటుంది. ఆ సయయంలో ఆయా జానర్ సినిమాలు బాగా క్లిక్ అవుతుంటాయి. ఆడియెన్స్ను థియేటర్లకు రప్పిస్తుంటాయి. మరోవైపు ట్రెండ్తో సంబంధం లేకుండా కూడా అడపాదడపా సేమ్ ఫార్ములాతో వచ్చే కొన్ని చిత్రాలు కూడా మంచి హిట్ను అందుకుంటుంటాయి. ఇప్పుడు థియేటర్లలో సక్సెస్ఫుల్గా రన్ అవుతున్న 'బేబీ' మూవీ కూడా అంతే.ట్రయాంగిల్ లవ్స్టోరీతో వచ్చిన ఈ సినిమాలో హీరోయినే మెయిన్ ఫోకస్. ప్రేమను చూపిస్తూనే.. బ్యాడ్ టచ్ ఉన్న నెగటివ్ అండ్ బోల్డ్ షేడ్స్ను చూపించారు. అంటే హీరోను ఊహించని విధంగా మోసం చేసే పాత్రలో చూపించారు. ఈ రోల్ సినిమాలో బాగా పండింది. యూత్ ఆడియెన్స్ను బాగా మెప్పించింది. బాక్సాఫీస్ వద్ద ఇప్పుడీ చిత్రం మంచి వసూళ్లను అందుకుంటోంది.అయితే గతంలో ఇలాంటి ఫార్ములాతో వచ్చిన చాలా సినిమాలు కూడా బాగానే ఆడాయి. అప్పుడెప్పుడో వచ్చిన తమిళ డబ్బింగ్ మూవీ 'మన్మథ'తో మొదలై.. ఇప్పటికీ నెగటివ్ అండ్ బోల్డ్ హీరోయిన్ ఫార్మూలా కొనసాగుతూనే ఉంది. ఇవన్నీ ఆడియెన్స్ అటెన్షన్ను బాగా క్యాచ్ చేశాయి. అందుకే దర్శకనిర్మాతలు అప్పుడప్పుడు దీనిని కొనసాగిస్తూ.. దానికి ఇంకాస్త తమ టాలెంట్ను జోడించి ప్రేక్షకల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ముఖ్యంగా యూత్ ఆడియెన్స్ వల్ను బాగా పట్టుకుంటున్నారు. బాక్సాఫీస్ వద్ద క్యాష్ చేసుకుంటున్నారు.అప్పట్లో యూత్ను ఆడియెన్స్ను విపరీతంగా ఆకట్టుకున్న 'కుమారి 21 ఎఫ్'లోనూ హీరోయిన్ హెబ్బా పటేల్ను కాస్త హై కల్చర్ ఉన్న బోల్డ్ అండ్ నెగటివ్ షేడ్స్ చూపించారు. ఆ పాత్ర బాగా కనెక్ట్ అయింది. అయితే ఇందులో ఆమెది హీరోను మోసం చేసే పాత్ర కాదు. కానీ ఆ తర్వాత వచ్చిన 'ఆర్ఎక్స్ 100'(పాయల్ రాజ్పుత్) 'డీజే టిల్లు'లో(నేహాశెట్టి) హీరోయిన్ను పక్కాగా హీరోలను ప్రేమలో దించుతూనే మోసం చేసే పాత్రలో బాగా చూపించారు. వీటన్నింటిలో హీరోయిన్స్ బోల్డ్ అండ్ నెగటివ్ షేడ్స్ చూపించారు. వాస్తవానికి ఈ సినిమాల కథలన్నీ ఒకదానికి ఇంకోటి సంబంధం ఉండదు. కానీ మెయిన్ థీమ్ ఒకటే. లవ్ జానర్లో నెగటివ్ అండ్ బోల్డ్ హీరోయిన్ ఫార్ములతో వచ్చినవ్వే. ఈ చిత్రాలన్నింటిలో హీరో.. హీరోయిన్ను పీకల్లోతూగా వెళ్లి ప్రేమిస్తే.. కథానాయిక మాత్రం మొదటి నుంచి అతడి కోసమే ఉంటున్నట్టు నటించి చివరికి తన అసలు రూపాన్ని బయట పెడుతుంది. అయితే ఈ కాన్సెప్ట్తో వచ్చిన అన్నీ చిత్రాలు హిట్ అయ్యాయి అని కూడా చెప్పలేం. ఎందుకంటే కథ చెప్పే విధానం చూపించే విధానం నటీనటుల పెర్ఫార్మెన్స్ పాటలు సంగీతం సినిమా మార్కెటింగ్.. ఇలా అన్నీ కలిసొస్తేనే సినిమా బ్లాక్ బాస్టర్ హిట్ అవుతుంది. అప్పుడే వసూళ్ల వర్షం కురిపిస్తుంది. పైన చెప్పుకున్న సినిమాల్లో ఈ అంశాలన్నీ ప్రేక్షకుల్ని బాగా మెప్పించాయి. ముఖ్యంగా మ్యూజికల్గా సెన్సేషనల్ సృష్టించాయి.

# లియో ప్రీ రిలీజ్ ఈవెంట్ పై ఇంట్రెస్టింగ్ బజ్!




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, సెన్సేషన్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ అయిన లియో లో నటించనున్నారు. రీసెంట్గా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. సెప్టెంబర్ 2023లో మలేషియాలో లియో మేకర్స్ ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ను గ్రాండ్గా నిర్వహించాలని భావిస్తున్నట్లు ఆన్లైన్లో బలమైన బజ్ ప్రచారంలో ఉంది. అయితే, మేకర్స్ నుండి అధికారిక ధృవీకరణ లేదు.ఇది నిజంగా జరిగితే కోలీవుడ్లో లియో సంచలనంగా మారనుంది. లియోలో త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తుండగా, ప్రియా ఆనంద్, సంజయ్ దత్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్, శాంతి మాయాదేవి, మాథ్యూ థామస్, మన్సూర్ అలీ ఖాన్ ముఖ్య పాత్రలలో నటించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ నిర్మించింది. ఈ చిత్రం అక్టోబర్ 19, 2023న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా థియేటర్ల లో రిలీజ్ కానుంది.

# యూఎస్ వీక్ డేస్ లో కూడా "బేబి" ర్యాంపేజ్.!




లేటెస్ట్ గా మన టాలీవుడ్ దగ్గర రిలీజ్ కి వచ్చిన చిత్రం "బేబి" దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం మొదటి మూడు రోజుల్లో అదిరే వసూళ్లను నమోదు చేయగా లేటెస్ట్ గా అయితే యూఎస్ లో కూడా సాలిడ్ వసూళ్లు వీకెండ్ ని నమోదు చేసింది. ఇక ఈ చిత్రం అయితే తెలుగు రాష్ట్రాల్లో మొదటి సోమవారం పలు చోట్ల మొదటి రోజు కంటే ఎక్కువ వసూళ్లు నమోదు కాగా ఇక యూఎస్ లో కూడా మొదటి సోమవారం సాలిడ్ వసూళ్లు నమోదు చేస్తున్నట్టుగా డిస్ట్రిబ్యూటర్ చెప్తున్నారు. ఈ సోమవారం కూడా యూఎస్ లో బేబి సాలిడ్ బుకింగ్స్ నమోదు చేస్తుంది అని తెలిపారు. దీనితో అయితే బేబి మరింత స్థాయిలో అదరగొడుతుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందించగా మాస్ మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.

# సంచలన స్టార్ ఇలా షాకిచ్చాడేంటి?




విజయ్ సేతుపతి ఇప్పటికే తెలుగు..తమిళ భాషల్లో బిజీ నటుడు. ఓవైపు హీరోగా నటిస్తూనే ప్రతినాయకు డిగానూ సత్తా చాటుతున్నారు. హీరో కంటే గొప్ప విలన్ గా ప్రేక్షకుల మన్నలను అందుకుంటున్నాడు. స్టార్ హీరోల చిత్రాల్లో కీలక పాత్రలు సైతం పోషించి ఇమేజ్ అనే చట్రంలో ఇరుకొక్కుండా సినిమాలు చేస్తోన్న ఏకైక స్టార్ అతను. ప్రతిభ ఉంటే పాత్ర ఎలాంటిదైనా పేరొస్తుంది అనడానికి సేతుపతి ని ఓ ఇనిస్పేరషన్ గా చెప్పొచ్చు.'విక్రమ్' లో సంతానం పాత్రతో నార్త్ లో సైతం ఫేమస్ అయ్యాడు. అందుకే బాద్ షా షారుక్ ఖాన్ తన సినిమా జవాన్ లో ఏరికోరి మరీ విలన్ గా ఎంపిక చేసాడు. ఈ సినిమా తర్వాత సేతుపతి రేంజ్ బాలీవుడ్ లో కూడా మారిపోతుందని అంచనాలున్నాయి. నటుడిగా అక్కడా సత్తా చాటుతాడని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే తాజాగా సేతుపతి గురించి ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది.'మేరి క్రిస్మస్' టైటిల్ తో తెరెక్కుతోన్న సినిమాలో విజయ్ సేతుపతి లీడ్ రోల్ పోషిస్తున్నాడు. ఆయనతో పాటు కత్రినా కైఫ్ కూడా సినిమాలో నటిస్తోంది. అయితే ఇది ముఖ్యపాత్ర అని కొందరంటుంటే? కాదు హీరోయిన్ అని మరికొంత మంది వాదిస్తున్నారు. దీంతో కత్రినా పాత్ర హీరోయిన్ కాదా? అన్నది సస్పెన్స్ గా మారింది. ఈ చిత్రాన్ని జానీ గద్దర్..బద్లాపూర్.. అంధాదున్ లాంటి వైవిధ్యమైన చిత్రాలు తెరకెక్కించిన శ్రీరామ్ రాఘవన్ తెరకెక్కిస్తున్నారు.కాగా ఈ చిత్రాన్ని హిందీ..తమిళ్ లో క్రిస్మస్ ముందుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. వాస్తవానికి ఈ సినిమా గురించి ఇంతవరకూ పెద్దగా మీడియాలోనూ ప్రచారంలోకి రాలేదు. దీంతో ఈ సినిమా ఇప్పుడిదేనా? లేక ఎప్పుడో మొదలైన సినిమాకి కొత్త హంగులు జోడిస్తున్నారా? అన్న సందేహాలు తెరపైకి వస్తున్నాయి.సినిమాకి సంబంధించిన పోస్టర్ తోనే ఈ సందేహం బలపడుతుంది. నెట్టింట వైరల్ అవుతోన్న పోస్టర్ మరీ ఓల్డ్ గా కనిపిస్తోంది. అందులో పాత అంబాసిడర్ కారు...బ్యాక్ గ్రౌండ్..కత్రినా కైఫ్ ఆహార్యం అన్ని 20 ఏళ్ల క్రితం కాలానికి తీసుకెళ్తున్నాయి. మరి అసలు సంగతేంటి? అన్నది తేలాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.